News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :119 | ఖమ్మం | ఆదివారం, జూన్ 16, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

8 మంది నక్సలైట్లు, ఒక జవాన్ మృతి!




వివరాలు 2లో..

- నారాయణపుర్‌లోని అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్
- నారాయణపుర్, కంకేర్, దంతేవాడ జిల్లాలకు చెందిన భద్రతా దళాల యాంటీ నక్సల్ ఆపరేషన్
- ఈ నెలలో ఇది రెండో యాంటీ నక్సల్ ఆపరేషన్
- జూన్ 7న జరిగిన మొదటి ఆపరేషన్‌లో ఐదుగురు నక్సలైట్లు హతం

## మోదీతో ఇటలీ ప్రధాని మెలోని సెల్ఫీ.. నెట్టింట ఫొటో వైరల్!

- ఇటలీలో జీ7 దేశాల శిఖరాగ సదస్సుకు హాజరైన ప్రధాని మోదీ
- ఇటలీ ప్రధాని మెలోనీతో ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్న మోదీ
- ఈ సందర్భంగా మోదీతో సెల్ఫీ దిగిన జార్జియా మెలోని
- గతేడాది దుబాయిలో జరిగిన కాప్28 సదస్సు సందర్భంగా కూడా మెలోని, మోదీ సెల్ఫీ





# మీ కమిషనే చట్ట విరుద్ధం..
# మీకు విచారణార్హత లేదు

న్యాయ ప్రాధికార సంస్థలైన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ)లు వెలువరించిన తీర్పులపై విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించారు. అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండా, పరిశీలన చేయకుండా పత్రికా విలేకరుల సమావేశంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. విచారణ పూర్తి కాకముందే తీర్పు ఇచ్చినట్లు మీ మాటలున్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత కనిపించడం లేదు. మీకు అసలు విచారణార్హత లేదు. విచారణ నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## నిష్పాక్షికత కనిపించట్లేదు.. బాధ్యతల నుంచి తప్పుకోండి

- విచారణ పూర్తి కాకుండానే తీర్పు ఇచ్చినట్లు మీ మాటలున్నాయి
- రాజకీయ కక్షతో మమ్మల్ని అప్రతిష్ఠ పాల్జేయడానికే కమిషన్ ఏర్పాటు
- జస్టిస్ నర్సింహా రెడ్డికి మాజీ సీఎం కేసీఆర్ 12 పేజీల ఘాటు లేఖ
- మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని వ్యాఖ్య

సీకే న్యూస్ హైదరాబాద్ : "గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదిక ఇవ్వాలన్న అభిప్రాయంతోనే మీరు మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటికే తప్పు జరిగిపోయినట్లు.. ఇక ఆ తప్పు వల్ల జరిగిన ఆర్థిక నష్టాన్ని లెక్కించడం మాత్రమే మిగిలి ఉందన్నట్లు మీ మాటలు స్పష్టం చేస్తున్నాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసి పదవీ విరమణ చేసినప్పటికీ మీ తీరు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉంది" అంటూ విద్యుత్తు ఒప్పందాలపై విచారణ చేస్తున్న కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి తీరును మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో తప్పుబట్టారు. మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని స్పష్టమవుతోందని దుయ్యబట్టారు. అసలు మీ కమిషన్ ఏర్పాటే చట్ట విరుద్ధమని, మీరు విచారణ చేయడం కూడా చట్ట విరుద్ధమేనని, అందుకే విచారణ కమిషన్ బాధ్యత నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని వ్యాఖ్యానించారు. ఛత్తీసగఢ్‌తో విద్యుత్తు ఒప్పందం, పోటీ బిడ్డింగ్ లేకుండా యాదాద్రి ప్లాంట్ నిర్మాణం, కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. విచారణలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌కు కమిషన్ నోటీసులు

వివరాలు 2లో..

## కేసీఆర్ జైలుకెళ్లడం ఖాయం...

ఆయనకు భయం పట్టుకుంది: బీఆర్ఎస్ అధినేత 'లేఖ'పై కాంగ్రెస్ నేతలు

- నరసింహారెడ్డి విచారణ వద్దన్నారంటే కేసీఆర్ అవినీతిని అంగీకరించినట్లేనని కోమటిరెడ్డి వ్యాఖ్య
- విచారణలో తన పేరు ఉందని కేసీఆర్ బాధపడటంలో అర్థం లేదన్న అద్దంకి దయాకర్
- తప్పులు బయటపడతాయనే భయం పట్టుకుందన్న మహేశ్ కుమార్ గౌడ్



## అవి నా మనసుకు నచ్చిన శాఖలు

ప్రజలకు నేరుగా సేవచేసే అవకాశం



వివరాలు 2లో..

- పల్లెలకు రక్షిత మంచినీరు లక్ష్యం
- ఉపాధి నిధుల సద్వినియోగం,
- మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి
- అడవులను పరిరక్షిస్తాం
- ఎర్రచందనం దొంగలపై ఉక్కుపాదం: పవన్ కల్యాణ్
- అవి నా మనసుకు నచ్చిన శాఖలు
- ప్రజలకు నేరుగా సేవచేసే అవకాశం.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

సీకే న్యూస్ హైదరాబాద్ : మంత్రివర్గంలో నాకు కేటాయించిన శాఖలు నా మనస్సుకు, జనసేన మూలసిద్ధాంతాలకు చాలా దగ్గరగా ఉన్నాయి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తనకు పంచా యతీరాజ్,

## అంతం చూసిన వివాహేతర బంధం!

- వేర్వేరు ఘటనల్లో పలువురి హత్య.. నిందితులు కట్టుకున్న భార్య, భర్త, తల్లి
- కొడుకును హత్యచేసిన తల్లి
- వివాహేతర బంధాన్ని నిలదీస్తున్నాడని ఘాతుకం

వివరాలు 2లో..



## జులై 15 నాటికి ఇంటర్ విద్యార్థులకు బ్యాక్ ప్యాక్

- విద్యాశాఖ అధికారులతో నారా లోకేశ్ సమీక్ష
- విద్యారంగం మౌలిక సదుపాయాలు, డ్రాప్ అవుట్స్ పై చర్చ
- మధ్యాహ్న భోజనం, సిలబస్ పై అధికారులకు సూచనలు
- పలు అంశాలపై నివేదికలు కోరిన లోకేశ్

వివరాలు 2లో..



## హైదరాబాదులో మాజీ సీఎం జగన్ నివాసం వద్ద అక్రమ నిర్మాణాల తొలగింపు

- హైదరాబాదులోని లోటస్ పాండ్ వద్ద జగన్ నివాసం
- ఫుట్ పాత్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని స్థానికుల ఫిర్యాదు
- రంగంలోకి దిగిన జీహెచ్ఎంసీ అధికారులు

వివరాలు 2లో..



## భారీస్థాయిలో ఐఏఎస్‌ల బదిలీలు..

కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఉన్నతాధికారులకు స్థానచలనం

20 జిల్లాలకు కొత్త కలెక్టర్లు.. వెయిటింగ్‌లో 10 మంది

వారికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వని ప్రభుత్వం



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం భారీస్థాయిలో కలెక్టర్ల బదిలీలను చేపట్టింది. 20 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. వివిధ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో పని చేస్తున్న 20 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసి ఈ నియామకాలు చేపట్టింది. కాగా, ఇప్పటి వరకూ ఆయా జిల్లాలకు కలెక్టర్లుగా పని చేస్తున్న పది మంది ఐఏఎస్ అధికారులకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా వెయిటింగ్‌లో పెట్టింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. కాగా, కొత్త కలెక్టర్ల రాకతో రిలీవ్ కావాల్సిన 10 మంది పాత కలెక్టర్లకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. వీపీ గౌతమ్ (ఖమ్మం), పి.ఉదయ్‌కుమార్ (నాగర్‌కర్నూల్), పమేలా సత్పతి (కరీంనగర్), భవేష్ మిశ్రా (జయశంకర్–భూపాలపల్లి), యాస్మిన్ బాషా (జగిత్యాల), జి.రవి (మహబూబ్‌నగర్), హరిచందన దాసరి (నల్లగొండ), ఎస్.వెంకటరావు (సూర్యాపేట), ఇలా త్రిపాఠి (ములుగు), ఆల ప్రియాంక (భద్రాద్రి–కొత్తగూడెం)లకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా వెయిటింగ్‌లో పెట్టింది.

# మీ కమిషనే చట్ట విరుద్ధం..
# మీకు విచారణార్హత లేదు

- మొదటి పేజీ తరువాయి

జారీ చేసింది. 'ఆయా అంశాల్లో మీ పాత్ర ఏమిటో లిఖితపూర్వకంగా వివరాలు అందించాలి. రికార్డులన్నీ పరిశీలిస్తుంటే ఆ నిర్ణయాలన్నీ మీరే తీసుకున్నట్లు కనిపిస్తోంది' అని ఆ నోటీసుల్లో కమిషన్ పేర్కొంది కూడా. ఆ సందర్భంగా జస్టిస్ నర్సింహా రెడ్డి విలేకరుల సమావేశంలోనూ మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే, కమిషన్ ఇచ్చిన గడువు రోజైన శనివారం జస్టిస్ నర్సింహా రెడ్డికి కేసీఆర్ 12 పేజీల లేఖ రాశారు. ఆయన తీరుపై తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. తన నిర్ణయాలను సమర్థించుకుంటూనే కనీస అవగాహన లేకుండా మాట్లాడారంటూ జస్టిస్ నర్సింహా రెడ్డిపై ఎదురు దాడి చేశారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశారని ఆక్షేపించారు. "ఇరుపక్షాల మధ్య ఒక వివాదం తలెత్తినప్పుడు, మధ్యవర్తిగా నిలిచి, అసలు నిజాన్ని నిగ్గు తేల్చాల్సిన బాధ్యత మీది. అన్ని విషయాలను అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి, పూర్తి నిర్ధారణకు వచ్చిన తర్వాత డాక్యుమెంటరీ ఎవిడెన్స్ (పత్రాలతో కూడిన సాక్ష్యాలతో)తో బాధ్యులకు మాత్రమే నివేదిక ఇవ్వాల్సిన గురుతరమైన బాధ్యత మీది. కానీ, మీ వ్యవహారశైలి అట్లా లేదని చెప్పడానికి చింతిస్తున్నా" అంటూ విరుచుకుపడ్డారు. ఆ లేఖలోని వివరాలు.. ఉభయ రాష్ట్రాల మధ్య ఒప్పందాలను రాష్ట్ర ఈఆర్సీలు పరిశీలించకూడదని, ఆ అధికారం కేంద్ర ఈఆర్సీకి మాత్రమే ఉందని విలేకరుల సమావేశంలో మీరు వ్యాఖ్యానించారు. తద్వారా ఏదో తప్పు జరిగిందనే భావన కలిగేలా మాట్లాడారు. కానీ, ఎలక్ట్రిసిటీ చట్టం 2003లోని సెక్షన్ 64(5) ప్రకారం ఈ అధికారం ఎస్ఈఆర్సీలకే ఉందని స్పష్టమవుతోంది. దానిని అనుసరించే ఉభయ రాష్ట్రాల ఈఆర్సీలూ వ్యవహరించి తమ తీర్పులను వెలువరించాయి. న్యాయ ప్రాధికార సంస్థలైన ఉభయ రాష్ట్రాల ఈఆర్సీలు అన్ని రకాల పరిశీలనలు జరిపి ఇచ్చిన ఆమోదాలపై తిరిగి విచారణ జరపాలన్న ఆలోచనే దురదృష్టకరం. న్యాయ నిపుణులైన మీరు చట్టాల్లో పొందుపరిచిన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే న్యాయ ప్రాధికార సంస్థలపై వ్యాఖ్యలు చేయడం విచారకరం. దీనినిబట్టి మీరు విచారణార్హతను కోల్పోయినట్లు స్పష్టమవుతోంది. కనక మీరు ఆ బాధ్యతల నుంచి విరమించుకోండి.

అసాధారణ పరిస్థితుల్లో కొన్ని అసాధారణ నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. కరెంటు విషయంలో ఆనాడు తెలంగాణ అలాంటి అసాధారణ సంక్షోభంలోనే ఉంది. తెలంగాణ బిడ్డ అయిన మీరు అప్పట్లో రాష్ట్ర ప్రజలు పడుతున్న అవస్థలను పరిగణనలోకి తీసుకుని అప్పటి ప్రభుత్వం చేపట్టిన చర్యలను అభినందించాల్సింది పోయి.. విమర్శలు చేయడం దురదృష్టకరం.

తెలంగాణలో 2014 నాటికే కొత్త విద్యుత్తు కేంద్రాల నిర్మాణం ప్రారంభించాం. అప్పటికి సబ్ క్రిటికల్ టెక్నాలజీపై ఎలాంటి నిషేధం కానీ నియంత్రణ కానీ లేదు. సబ్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్లు నిర్మించుకోవచ్చని 2017 వరకూ అమల్లో ఉండే 12వ పంచవర్ష ప్రణాళికలోనూ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతులు, ఆమోదాలు తీసుకునే దానిని నిర్మించాం. కానీ, విలేకరుల సమావేశంలో మీరు భద్రాద్రి సబ్ క్రిటికల్ ప్లాంటుపై విపరీత వ్యాఖ్యలు చేశారు. వాస్తవాలను విస్మరించి తెలంగాణ ప్రభుత్వం చేయరాని తప్పు చేసినట్లు మాట్లాడారు. దురుద్దేశాలు ఆపాదించారు. కనీస పరిజ్ఞానం ఉన్న ఎవరూ కూడా మీ వ్యాఖ్యలను అంగీకరించరు.

రెండేళ్లలోనే ప్లాంటును పూర్తి చేసి ఇస్తామని బీహెచ్ఈఎల్ లిఖితపూర్వక హామీ ఇచ్చింది. అధిక ధరల భారం రాష్ట్రంపై పడకుండా ఉండాలని నామినేషన్ పద్ధతిపై బీహెచ్ఈఎల్‌కు పనులు అప్పగించాం. భారీ విద్యుత్కేంద్రాల నిర్మాణానికి మన దేశంలో ఉన్నది బీహెచ్ఈఎల్ ఒక్కటే. నిర్మాణాన్ని ప్రభుత్వ రంగ సంస్థకు అప్పగిస్తే నామినేషన్ పద్ధతిలోనూ ఇవ్వవచ్చు. ఇది చట్టబద్ధమే. కేంద్ర, రాష్ట్ర సంస్థలు, ఎన్టీపీసీ, చివరికి ప్రైవేటు కంపెనీలు కూడా నామినేషన్ పద్ధతిపైనే పనులు అప్పగించాయి. నవరత్న కంపెనీల్లో ఒకటైన బీహెచ్ఈఎల్ పనికిమాలిన సంస్థ అన్నట్లు.. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడమే తప్పన్నట్లు మీ మాటలున్నాయి. తెలంగాణ నిర్ణయాన్ని ఎలాగైనా తప్పుబట్టాలనే మీ ప్రీ డిటర్మైన్డ్ మైండ్ సెట్ (ముందే ఒక అభిప్రాయానికి వచ్చి మాట్లాడడం)ని ఇది పట్టి చూపిస్తోంది.

కరోనా, ఎన్జీటీ స్టే వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొని యాదాద్రి ప్లాంట్‌ను దాదాపు పూర్తి చేశాం. అయినా, వాస్తవాలకు విరుద్ధంగా పనులు అస్సలు కాలేదన్నట్లు మీరు వ్యాఖ్యానించడం అసమంజసం. దురుద్దేశం ఆపాదించేలా నిందలు వేశారు. జ్యుడిషియల్ కమిషన్ నియమ నిబంధనల్లో దీని గురించి అసలు ప్రస్తావనే లేదు. అయినా, దాని గురించి మాట్లాడి మీరు పరిధి దాటి వ్యవహరించారు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే మీ ధోరణికి ఇది నిదర్శనం.

ఛత్తీసగఢ్‌తో 2014లో తెలంగాణ విద్యుత్తు కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకుంది. ఆ ఏడాదే యూనిట్ రూ.4.94 చొప్పున తమిళనాడుబీ యూనిట్ రూ.4.33 చొప్పున కర్ణాటక పీపీఏ చేసుకున్నాయి. తెలంగాణ మాత్రం యూనిట్ రూ.3.90కే కొంది. అయినా, తెలంగాణ ఎక్కువ ఖర్చు చేయాల్సి వచ్చిందని మీరు ఎలా వ్యాఖ్యానిస్తారు!?

పీపీఏ కుదుర్చుకునే సమయంలో తాము మార్వా విద్యుత్తు కేంద్రం నుంచి కరెంటు ఇస్తామని ఛత్తీసగఢ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మార్వా విద్యుత్తు కొనుగోలుకు పీపీఏ చేసుకోవడం జరిగింది. ఎంవోయూలోనే అప్‌కమింగ్ మార్వా ప్రాజెక్టు అని స్పష్టంగా ఉంది. అయినా, మార్వా ప్లాంటే ఉనికిలో లేదన్నట్లు మీరు ఎలా మాట్లాడతారు!? పీపీఏలన్నీ ప్లాంట్ల నిర్మాణం ప్రారంభించడానికి ముందే జరుగుతాయన్న వాస్తవాన్ని విస్మరించి మాట్లాడడం అత్యంత దురదృష్టకరం.

రాజకీయ కక్షతో నన్ను, అప్పటి మా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కరెంటు కోసం అంగలార్చిన తెలంగాణలో అన్ని రంగాలకూ 24 గంటల నాణ్యమైన కరెంటును మేం ఇచ్చాం. దీనిని తక్కువ చేసి చూపించడానికి ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నించడమే అత్యంత దురదృష్టకరం అనుకుంటే.. కమిషన్ చైర్మన్‌గా ఉన్న మీరు విలేకరుల సమావేశంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం బాధాకరం. విచారణ కమిషన్ సంప్రదాయాలకు విరుద్ధంగా, విచారణ పూర్తి కాకముందే విలేకరుల సమావేశం నిర్వహించారు. విచారణ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీరు చేసిన ఏ వ్యాఖ్యను గమనించినా మీరు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదిక ఇవ్వాలన్న అభిప్రాయంతోనే మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం అత్యంత సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. అప్పట్లో రాష్ట్ర స్థాపిత విద్యుత్ సామర్థ్యం 7778 మెగావాట్లు. ఆ తర్వాత తీసుకున్న నిర్ణయాలతో అది 20 వేల మెగావాట్లకు చేరింది. అన్ని రంగాలకు 24 గంటలపాటు కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. 2014లో తెలంగాణ విద్యుత్ వినియోగం 1,196 యూనిట్లు కాగా... పదేళ్లలో 2,349 యూనిట్లకు చేరింది. ఈ విజయాలను ఆషామాషీగా సాధించలేదు.

# జులై 15 నాటికి ఇంటర్ విద్యార్థులకు బ్యాక్ ప్యాక్

:మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నేడు సమీక్ష నిర్వహించారు. విద్యా రంగం మౌలిక సదుపాయాలు, డ్రాప్ అవుట్స్ తదితర అంశాలపై చర్చించారు. విద్యావ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుడుతున్నట్టు లోకేశ్ తెలిపారు. ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు

కల్పించా లని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వాలని కీలక నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వకపోవడం పట్ల లోకేశ్ ఆశ్చర్యానికి గురయ్యారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులు ఎలా చదువుతారని అధికారులతో అన్నారు. తక్షణమే పాఠ్యపుస్తకాల పంపిణీ కి ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.

కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో అర్థంతరంగా నిలిచిపోయిన ఫేజ్-2 పనులు, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంపై అధికారులను లోకేశ్ ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం రుచిగా, నాణ్యతతో ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా మధ్యాహ్న భోజన పథకం డైరక్టర్ అంబేద్కర్ కు లోకేశ్ సూచించారు. పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్ కు సంబంధించిన విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

అదే విధంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకు గల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సమగ్ర శిక్ష అభియాన్ ఎస్పీడీని ఆదేశించారు. బడిలో చేరి మధ్యలో మానేసిన జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలని స్పష్టం చేశారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులకు పాఠశాల ఎంత దూరంలో అందుబాటులో ఉంది అనే వివరాలతో నివేదిక రూపొందించాలని కోరారు. గత ఐదేళ్లలో ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి, అందుకు గల కారణాలను కూడా తెలియజేయాలని అన్నారు.

దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కడ ఉందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన నోట్ ను కూడా అందజేయాలని లైబ్రరీస్ డైరెక్టర్ ను ఆదేశించారు. బైజూస్ కంటెంట్, ఐఎఫ్ బీ వినియోగం మీద సమగ్ర నోట్ ను సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీబీఎస్ఈ పాఠశాలల మీద సమగ్ర నోట్ తో పాటు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే 82 వేల మంది విద్యార్థులకు సంబంధించి ఏం చర్యలు తీసుకున్నారు, అదే విధంగా ఈ ఏడాది కాలంలో విద్యార్థులకు ఏ రకమైన శిక్షణ ఇవ్వాలో సమగ్ర నోట్ ఇవ్వాలని మంత్రి లోకేశ్ అధికారులకు నిర్దేశించారు. ఇక, గత టీడీపీ ప్రభుత్వంలో కొనుగోలు చేసి, ఆ తర్వాత ప్రభుత్వంలో మూలన పడేసిన సైకిళ్ల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని లోకేశ్ స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వం అమలు చేసిన పారదర్శక విధానాలను మళ్లీ తీసుకువస్తామని చెప్పారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో కేంద్ర నిధులను వినియోగించుకునే విధంగా తగిన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరభ్ గౌర్, స్కూల్ ఇన్ ఫ్రా కమిషనర్ భాస్కర్ కాటమనేని, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ అంబేద్కర్, వయోజన విద్య డైరెక్టర్ శ్రీమతి నిధి మీనా, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతం చూసిన వివాహేతర బంధం!

వివాహేతర సంబంధాన్ని నిలదీస్తున్నాడని కన్న కొడుకునే కడతేర్చింది ఓ తల్లి. కుమారుడిని గొంతు నులిమి చంపేసి.. ఆపై ప్రియుడితో కలిసి బాలుడి మృతదేహాన్ని పారేసింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఈ దారుణం జరిగింది. ఈ నెల 11న ముత్తంగి సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు పక్కన పొదల్లో పడేసి ఉన్న గుర్తు తెలియని బాలుడి మృతదేహానికి సంబంధించిన కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పోల్కంపేట గ్రామానికి చెందిన కర్రె స్వాతి(30), ఆమె భర్త రాజు రామచంద్రాపురం పట్టణంలోని పాతబస్తీలో నివాసముంటున్నారు. వారికి కుమారుడు విష్ణువర్ధన్(9), కుమార్తె ఉన్నారు. కొంతకాలం క్రితం రాజు మృతిచెందాడు. అదే బస్తీలో ఉంటున్న ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం చీమకుర్తికి చెందిన దొంతు అనిల్(31)తో స్వాతి వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలో ఈ నెల 10న సాయంత్రం విష్ణువర్ధన్.. తల్లితో గొడవకు దిగాడు. వివాహేతర బంధంపై నిలదీశాడు.

ఆమె ఆగ్రహంతో బాలుడి గొంతు నులిమేయడంతో అతడు చనిపోయాడు. దీంతో నేరం నుంచి తప్పించుకోవాలని భావించిన స్వాతి.. టవల్‌తో బాలుడి మెడకు ఉరేసి కిటికీకి వేలాడదీసింది. ఇంటికి వచ్చిన కుమార్తె, సహజీవనం చేస్తున్న అనిల్‌తో విష్ణువర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని నమ్మించింది. రాత్రి స్కూటీపై విష్ణువర్ధన్ మృతదేహాన్ని పెట్టుకుని స్వాతి, అనిల్.. ముత్తంగి ఔటర్ జంక్షన్‌కు చేరుకున్నారు. సర్వీస్ రోడ్డు పక్కన పొదల్లో మృతదేహాన్ని పడేశారు. సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు.. నిందితులను పట్టుకున్నారు.

### ప్రియురాలిని కొట్టబోయిందని.. భార్యను చితకబాదిన భర్త

ప్రియురాలిని కొట్టబోయిన భార్యను.. ఆమె భర్త చితకబాదాడు. వివాహేతర సంబంధాన్ని నిలదీసినందుకు దారుణంగా కొట్టాడు. అంబర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలోని డీడీ కాలనీలో జరిగిందీ ఘటన. ముషీరాబాద్ రాంనగర్‌కు చెందిన కె. ప్రవీణ్‌కుమార్‌కు మెర్సీ ఏంజెల్‌తో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రవీణ్ వ్యాపారం చేస్తాడు. అతడి వద్ద ఉషశ్రీ అనే మహిళ పనిలో చేరింది. ఉష శ్రీకి భర్త ఫణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో ప్రవీణ్, ఉషశ్రీల మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో ప్రవీణ్ భార్య, పిల్లలను వదిలేశాడు. ఉషశ్రీ కూడా భర్త, పిల్లలను వదిలేసింది. వనస్థలిపురంలో ఉషశ్రీతో నాలుగు నెలల పాటు సహజీవనం చేసిన ప్రవీణ్.. రెండు నెలల క్రితం డీడీ కాలనీకి మకాం మార్చాడు. ఈ క్రమంలో శనివారం మెర్సీ ఏంజెల్ తన పిల్లలతో కలిసి డీడీ కాలనీలో ప్రవీణ్ ఉంటున్న నివాసానికి వెళ్లింది. అక్కడ ఉషశ్రీని కొట్టడానికి ప్రయత్నించగా.. ప్రవీణ్ అడ్డుకుని భార్య మెర్సీ ఏంజెల్‌ను చితకబాదాడు. ఈ విషయం అంబర్‌పేట పోలీసులకు తెలియడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వారిని ఠాణాకు తీసుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న ఉషశ్రీ భర్త ఫణి కూడా స్టేషన్‌కు చేరుకుని తన భార్యను తనతో పంపించాలని పోలీసులను కోరాడు. అయితే తనపై మెర్సీ దాడి చేసిందని ఉషశ్రీ అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసింది.

### భార్యను కొట్టి చంపిన భర్త

భార్య ఇతరులతో వివాహేతర సంబంధం నెరుపుతోందని అనుమానించిన భర్త.. ఆమెను తీవ్రంగా కొట్టాడు. ఈ క్రమంలో దెబ్బలు గట్టిగా తగలడంతో ఆమె చనిపోయింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఖుర్షీద్‌నగర్‌లో రోడ్డు పక్కన గుర్తుపట్టని స్థితిలో ఉన్న మహిళ మృతదేహం కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. ఆదిలాబాద్‌లోని ఖుర్షీద్‌నగర్ కాలనీలో ఉండే ఆటో డ్రైవర్ ఖలీల్‌ఖాన్ ఈ నెల 12న అర్ధరాత్రి ఇంటికి వెళ్లాడు. అయితే, అతడిని చూసి.. ఇంట్లో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు బయటకు పరిగెత్తారు. ఇది గమనించిన ఖలీల్‌ఖాన్ తన రెండో భార్య భారతి(35) అలియాస్ సల్మాతో వారికి వివాహేతర సంబంధం కొనసాగుతోందని అనుమానించి.. ఆమెను తీవ్రంగా కొట్టాడు. దీంతో ఆమె చనిపోయింది. అనంతరం ఖలీల్ తన ఆటోలో మృతదేహాన్ని తీసుకెళ్లి ఓ జిన్నింగ్ ఫ్యాక్టరీ పక్కన పడేశాడు. 13న ఉదయం స్థానికుల ద్వారా పోలీసులు విషయం తెలుసుకున్నారు.

# హైదరాబాదులో మాజీ సీఎం జగన్ నివాసం వద్ద అక్రమ నిర్మాణాల తొలగింపు

హైదరాబాదు లోటస్ పాండ్ లోని ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ నివాసం వద్ద అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. జగన్ భద్రత కోసం అంటూ నిర్మించిన ఈ సెక్యూరిటీ అవుట్ పోస్టు కట్టడాలకు అనుమతులు లేవని ఆరోపణలు వచ్చాయి. రోడ్డును ఆక్రమించి ఈ నిర్మాణాలు చేపట్టారని, ఇవి ప్రజలకు అసౌకర్యకంగా కలిగిస్తున్నాయని, ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా మారాయని ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి, జగన్ నివాసం ఎదుట ఉన్న పలు నిర్మాణాలను జేసీబీల సాయంతో కూల్చివేశారు. కాగా, జీహెచ్ఎంసీ చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇకపై ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు.

# అవి నా మనసుకు నచ్చిన శాఖలు

- మొదటి పేజీ తరువాయి

గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖలు కేటాయించడంపై ఆయన స్పందించారు. 'ఈ శాఖల ద్వారా ప్రజలకు నేరుగా సేవలందించే అవకాశం కలిగింది. ప్రజల సమస్యలను గ్రామాల్లో స్వయంగా చూశాను. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తా. ఈ శాఖలన్నీ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేవి. విశాఖ మన్యంలో పర్యటిస్తున్నప్పుడు అక్కడ కురిడి గిరిజన గ్రామంలో గ్రామ ఆడపడచులు గుక్కెడు నీళ్ల కోసం పడుతున్న అవస్థలను కళ్లారా చూశాను. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జల్ జీవన్ మిషన్ ద్వారా పల్లెలకు రక్షిత తాగునీరు అందించి ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటి. కరువు కాటకాలకు కారణమయ్యే అడవుల విధ్వంసాన్ని అరికడతాం. ఎర్రచందనం, అటవీ సంపద అక్రమ రవాణాకు పాల్పడే వారు ఎంతటివారైనా కటకటాల వెనక్కు వెళ్లాల్సిందే. జనసేనకు కేటాయించిన శాఖల ద్వారా చిత్తశుద్ధితో ప్రజాసేవలు అందిస్తాం. నా శాఖలపై మరింత లోతైన అధ్యయనం జరిపి ప్రజలకు మేలైన ఫలాలు అందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్‌లో ఇవాళ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సలైట్లు, ఒక జవాను మృతిచెందారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ మొదలైంది. నారాయణపూర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు చెందిన భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు రాయ్‌పూర్ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇంకా అక్కడ కాల్పులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియన్ ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12న కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఎన్‌కౌంటర్‌కు చెందిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇక ఈ నెలలో ఇది రెండో యాంటీ నక్సల్ ఆపరేషన్... జూన్ 7న జరిగిన మొదటి ఆపరేషన్‌లో ఐదుగురు నక్సలైట్లను హతమార్చిన విషయం తెలిసిందే. ఇక గత వారం కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అమిత్ షా, ఎన్‌డీఏ మూడో టర్మ్ లో నక్సలైట్ లేదా మావోయిస్ట్ తిరుగుబాటును పరిష్కరిస్తానని చెప్పారు. వచ్చే మూడేళ్లలో భారతదేశం నక్సలిజం ముప్పు నుంచి విముక్తి పొందుతుందని ఈ ఏడాది ప్రారంభంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు షా చెప్పారు. అన్నట్టుగానే భారీ యాంటీ నక్సల్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నారు. 2024లో ఇప్పటివరకు చూడని అతిపెద్ద యాంటీ నక్సల్ ఆపరేషన్ ఏప్రిల్‌లో జరిగింది. బస్తర్ డివిజన్ పరిధిలోని కంకేర్ జిల్లాలోని అటవీప్రాంతంలో భద్రతా దళాలు 29 మంది మావోయిస్టులను మట్టుబెట్టాయి. ఇక గతేడాది 22 మంది నక్సల్స్‌ను ఎన్‌కౌంటర్ చేయగా, ఈ ఏడాది ఇప్పటివరకు దాదాపు 50 మంది వరకు మావోయిస్టులను హతమార్చడం జరిగింది. కాగా, 2019 నుంచి 2024 మధ్య ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 280 మంది నక్సలైట్లు హతమయ్యారు.

# మోదీతో ఇటలీ ప్రధాని మెలోని సెల్ఫీ..

ఇటలీలోని అపులియాలో జరిగిన జీ7 దేశాల సమావేశాలకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ తిరిగి ఇండియా వచ్చేశారు. అయితే, మోదీతో నిన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోని సెల్ఫీ దిగారు. సెల్ఫీ దిగుతూ ఇద్దరు దేశాధినేతలు ఫుల్ స్మైల్ ఇచ్చుకున్నారు. ఆ సెల్ఫీ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇక జీ7 శిఖరాగ సదస్సు సందర్భంగా మెలోనీతో ద్వైపాక్షిక చర్చల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. కాగా, గతేడాది దుబాయిలో జరిగిన కాప్28 సదస్సు సందర్భంగా కూడా మెలోని, మోదీ సెల్ఫీ దిగారు. ఆ ఫొటో కూడా బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ తొలిసారి విదేశీ టూర్‌లో భాగంగా ఇటలీ వెళ్లారు. మెలోనీ ఆహ్వానం మేరకు ఆయన ఇటలీ వెళ్లడం జరిగింది. ఇద్దరూ రక్షణ, భద్రతా సహకారంపై చర్చించారు. మెలోనితో పాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిదా, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోతో సహా అనేక మంది ప్రపంచ నేతలతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇక శిఖరాగ్ర సమావేశం సందర్భంగా జపాన్ ప్రధాని కిషిదాతో మోదీ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పరస్పరం, ప్రాంతీయ ప్రయోజనాలపై

చర్చించినట్లు సమాచారం. అటు జీ7 సదస్సులో కెనడా ప్రధాని ట్రూడోతోనూ మోదీ భేటీ అయ్యారు. గత ఏడాది కెనడాలో ఖలిస్థాన్ వేర్పాటువాది నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని ట్రూడో పేర్కొన్న తర్వాత వారు ముఖాముఖిగా భేటీ కావడం ఇదే మొదటిసారి. కాగా, ఈ కేసుకు సంబంధించి నలుగురు భారతీయులను కెనడా అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# కేసీఆర్ జైలుకెళ్లడం ఖాయం...

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం నరసింహారెడ్డి కమిషన్‌కు లేఖ రాసిన అంశంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నేత మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.

కేసీఆర్, జగదీశ్ రెడ్డిలు జైలుకు వెళ్లడం ఖాయమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. నరసింహారెడ్డి విచారణ వద్దన్నారంటే కేసీఆర్ అవినీతిని అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించారు. నరసింహారెడ్డి నిజాయితీకి మారుపేరని తెలిపారు. విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి పవర్ ప్లాంటులో రూ.30 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.

విచారణలో తన పేరు ఉందని కేసీఆర్ బాధపడటంలో అర్థం లేదని అద్దంకి దయాకర్ అన్నారు. ఆయనను బద్నాం చేయాలనే ఉద్దేశ్యం తమకు లేదన్నారు. కేసీఆర్ తన హయాంలో ప్రభుత్వ సంస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని విభాగాల్లోనూ కేసీఆర్ ప్రమేయంతోనే కుంభకోణాలు జరిగాయన్నారు. తప్పులు బయటపడతాయనే భయం కేసీఆర్‌కు పట్టుకుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తప్పు చేయకపోతే కమిషన్ ముందు నిరూపించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోలు పెద్ద స్కాం అన్నారు. నిజానిజాలు ప్రజలకు తెలియాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అంబేద్కర్ నగర్ వాసి నవీన్ మృతి.

- మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి : ఎస్ కే సాబీర్ పాషా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,చుంచుపల్లి మండలం, పెనగడప అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన ఇనుముల నవీన్ (35) శుక్రవారం రాత్రి చుంచుపల్లి బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లులు వున్నారు. ప్రవేటు ట్రావెల్ బస్సు ఢీకొన్న ఘటనలో నవీన్ మృతి చెందాడు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని, యజమానికి కోల్పోయిన కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, కౌన్సిలర్లు యూసుఫ్, సత్యనారాయణచారి తదితరులు ఉన్నారు.

# భద్రాచలంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండలం అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా .. స్థానిక భద్రాచలం డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంప్ కార్యాలయం లో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రౌతు. నర్సింహారావు బంధం శ్రీనివాస్ గౌడ్ ,తమ్ముళ్ల వెంకటేశ్వరరావు (టీవీ), సుంకర. శేషగిరి రావు ,గానుగ రమణ ,సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ కుమార్, సేవాదల్ మండల అధ్యక్షులు శీలం రామ్మోహన్ రెడ్డి ,కాపుల శ్రీను (ఏసు) కోర్స చిట్టిబాబు , మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,చింతిరాల సుధీర్ హాలీమ్, వాసిరెడ్డి సాంబాశివా రావు ,కొలపూడి వరుణ్ ,నాయుడు , ఆర్ టి సి, ఐ ఎన్ టి యు సి నాయకులు శ్యామల. శ్రీనివాస్ రావు, బీవీ ఆర్ ఆర్ సింగ్ ,మణిగారు , నితిన్ ,, అవినాష్ , స్వరూప్ సోషల్ మీడియా ఇంచార్జ్ సిద్ధి గణేష్ మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరితగారు జయ ,ఉష,జయమ్మ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు, పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి.

- ఎన్.టి.ఎ ను రద్దు చేయాలి, ప్రస్తుతం ఉన్న
- వారిని ఎన్.టి.ఎ. బాధ్యతల నుండి తప్పించాలి.
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ తో, నిరసన.
- యస్. భూపేందర్ జిల్లా ఉపాధ్యక్షులు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పోందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ -ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలుపడం కాదని ,అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరారు . ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భూపేందర్ మాట్లడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి ,వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు.నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ,ఎన్.టి.ఎ ఎకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ- ఎగ్జామ్ నిర్వహించి, ఎన్.టి.ఎ.ను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎన్.టి.ఎ.చైర్మన్, డైరెక్టర్లను తప్పించాలని వారిపై సిబిఐ విచారణ జరిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్, చందు వర్ధన్, పవన్ , దినేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు.

- కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం చేసిన యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డీసీసీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం కొత్తగూడెం మున్సిపాలిటీలోని ముక్తాబాయ్ మెమోరియల్ ట్రస్ట్ జ్యోతి అనాధ వృధా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో పేదల సమస్యల ప్రజాగొంతుకగా ప్రభుత్వంపై పోరాడిన మల్లు భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడిచి తనదైన పాత్ర పోషించారు. పీపుల్స్ మార్చ్ పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేసి.. ప్రజల కష్టాలు తెలుసుకుంటూ తామున్నామన్న అభయహస్తం ఇచ్చారు. ఆయన పాదయాత్రతో అటు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెచటంతో పాటు ఇటు పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహాన్ని నింపారని వారన్నారు.

పీపుల్స్ మార్చ్ పేరుతో 2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మధిర వరకు 1360 కిలో మీటర్ల మేర పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ.. కష్టసుఖాలు తెలుసుకుంటూ.. కాంగ్రెస్ పార్టీని జనాల్లోకి భట్టి తీసుకెళ్ళి నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటంలో భట్టి విక్రమార్క పాదయాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అజ్మీర్ సురేష్ నాయక్,29వ వార్డ్ కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, కొత్తగూడెం టౌన్ ఓబీసీ అధ్యక్షుడు అమడగాని జయప్రకాష్, కొత్తగూడెం టౌన్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు యువజన కాంగ్రెస్ సెక్రెటరీ దావూద్, ప్రశాంతినగర్ పంచాయతీ ఉపసర్పంచ్ ఆముదాల వెంకటకృష్ణ, పుంచిపల్లి మండల నాయకులు ఆఖరి కొమురయ్య, వినయ్, ఎడ్ల ఏలియా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, ఏలూరి రాందాస్, ఎలకపల్లి లక్ష్మయ్య, హరి సింగ్, మల్లేష్, గోవర్ధన్, జనార్ధన్, రామగిరి లక్ష్మణాచారి, షేక్ నిసార్, రామారావు, రవికుమార్, యువజన నాయకులు నరాల రాజేష్, దేవరపల్లి వంశీ, దీపక్, సందీప్, మహేష్, విజయ్, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు.

- క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.శనివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్బంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య బట్టి పుట్టినరోజు వేడుక కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.





ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు..

# టేకులపల్లి లో ఘనంగా బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 15, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన సందర్బంగా టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం లో మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనారు ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ భూక్యా చంద్రకళ, ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ రసమళ్ళ నరసయ్య,మండల మహిళా అధ్యక్షురాలు కోరం మహాలక్ష్మి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు దాంతోజు నవీన్ కుమార్,జిల్లా నాయకులు ఈది గణేష్,కోరం చిట్టీబాబు, భూక్యా సర్దార్ నాయక్, బల్లెం ప్రకాష్,ఎనగంటి అర్జున్ రావు,ఏద లపల్లి బాబు, ధర్మ నాయక్,ఉండేటి దేవరాజు, తదితరులు పాలొగొన్నారు.

# కరుణపురం చర్చిలో ఎంపి కడియం కావ్య,



సి కె న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జూన్ 15
ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కష్టాలు, సుఖాలు ఇవి శాశ్వతం కాదు, మనమందరం దేవుని బిడ్డలమే ఖచ్చితంగా మంచి వారికి మంచి చేస్తాడు,దేవుడు మనయందుంటే ఎంతటి కష్టాన్ని అయిన దటవచ్చని నమ్ముచున్నాను, అందరం కలసి మెలసి వుండాలి,సహృదయం తో వుండాలి, తోటివారి పట్ల ప్రేమగా అప్యాయంగా వుండాలని కోరుకుంటున్నాను, మీ అందరి, పాలయ్య , ఆ దేవుని ఆశీర్వాదం నాపై వుంది కాబట్టి,వరంగల్ లోకసభ ఎన్నికల్లో మంచి మెజారిటీ 2.2 వచ్చింది, దానికి కారణం దేవుని ప్రేమ మీ ప్రార్థన అని నేను భావిస్తున్నాను, మీ అందరి ప్రేమ ఆప్యాయత దేవుని ప్రేమ నా వెంట ఉండి, నడిపించాలని, కోరుకుంటున్నాను, వరంగల్ ను అభివృద్ధి చేసుకుందాం, నన్ను గెలిపించి నందుకు అందరికి పేరు పేరునా నా ధన్యవాదాలు, తెలిపారు

# బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి.. పిఎఫ్ లెక్కలు చూపాలి.

ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో జి ఎం సివిల్ సూర్యనారాయణ కి వినతి పత్రం అందజేత



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,సింగరేణి వ్యాప్తంగా కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని, సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) 2024 మార్చి 31 వరకు జమ వివరాల లెక్కలు చూపాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో సింగరేణి సివిల్ జిఎం టి సూర్యనారాయణకి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంగోత్ మంగీలాల్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్ ప్రక్రియ నైపుణ్యత తో కూడినదని యాజమాన్యం సానుకూలంగా స్పందించి బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని కోరారు, అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన 2024 మార్చి 31 వరకు సీఎం పిఎఫ్ లెక్కలను చూపాలని కోరారు, ప్రమాదవశాత్తు ఎవరైనా కాంట్రాక్ట్ కార్మికులు గాయాల పాలైతే వారికి మెరుగైన వైద్యంతో పాటు వారు కోలుకుని తిరిగి విధులకు హాజరయ్యేంత వరకు వారిని కంపెనీ ఆదుకోవాలని ప్రతి నెల 7వ తేదీ కల్లా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు యాజమాన్యమే నేరుగా చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆ వినతి పత్రంలో యాజమాన్యాన్ని కోరినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గది కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ కు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకోవాలి....

- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,సోమవారం రోజున జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా ముందుగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్- ఉల్- అధా (బక్రీద్ పండగ) శుభాకాంక్షలు బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి. అదేవిధంగా వధ ఇచ్చే పశువులను తరలించే ముందు ముందు జాగ్రత్తలు పాటించి కొనుగోలు రహదారి పత్రాలను తీసుకోవాలి. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఇలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకోవాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మూడు మున్సిపల్ 23 మండలాల పరిధిలోని కబ్రస్తాన్ ఈద్గాలలో మజీద్ లలో పరిశుభ్రత శానిటేషన్ ఎలక్ట్రిసిటీ వాటర్ మరియు కుర్బానీ జీవాల కళాబైరాల తరలించేందుకు ట్రాన్స్పోర్టేషన్ మరియు నమాజ్ వేళల్లో రాత్రి వేళల్లో లాండ్ ఆర్డర్ గోరిగాకుండా కొన్ని మత విదేశాలు కలిగి దుష్టశక్తుల నుండి లాండ్ ఆర్డర్ కాపాడని తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

# కేవీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన పొదెం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దివంగత ముఖ్య మంత్రి వైఎస్ఆర్ ముఖ్య సలహాదారులు కెవిపి రామచంద్ర రావు భద్రాచలం వచ్చిన సందర్భంగా శనివారం ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా వారిని కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించి గత వైభవాలు గురించి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాలా రవికుమార్ , కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, చింతిరాల సుధీర్ కుమార్ ,వరుణ్ , వాసిరెడ్డి సాంబశివరావు, సుంకర శేషు , చర్ల కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళి , తడికల లాలయ్య తదితరులు పాల్గొన్నారు



# ప్రజా వ్యతిరేకత వల్లే ఎన్నికల్లో మోడీకి గుణపాఠం

● సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి




**సి కె న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జూన్ 15:**దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టడం వల్లనే లోక్ సభ ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా స్థాయి సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులు ధర్మ సాగర్ మండల కేంద్రంలో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకట్ రెడ్డి శిక్షణా తరగతులు ప్రారంభించి మాట్లాడుతూ మోడీ పదేళ్ల పాలనలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి భిన్నంగా పాలన జరిగిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేశారని అన్నారు. దేశంలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేసి,అనేక మందిపై అక్రమ కేసులను బనాయించి జైలుకు పంపారని అన్నారు. రైతుల, కార్మికుల వ్యతిరేక చట్టాలు తెచ్చారని, ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టారని, దాదాపు 12 లక్షల కోట్లు రాయితీ ఇచ్చారని అన్నారు. చివరకు తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలను కూడా అమలు చేయకుండా మోసం చేశారని, దీంతో చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా బీజేపీ కి పూర్తి మెజారిటీ రాలేదని, టిడిపి, జేడియూ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. లోక్ సభకు ఎన్నికైన వారిలో 259 మంది నేర చరిత్ర కలవారు ఎంపీలుగా ఉన్నారని,కేంద్ర మంత్రి వర్గాన్ని కూడా నేర చరిత్ర ఉన్న వారితో నిండిపోయిందన్నారు. లోక్ సభ ఎన్నికలలో ఇండియా కూటమి గతంలో కన్నా గణనీయమైన సీట్లు సాధించి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిందని, భవిష్యత్తులో ఇండియా కూటమి కూడా ప్రజల మద్దతు కూడగట్టేందుకు మరింత పట్టుదలగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో యూపిఏ హయాంలో వామపక్షాల మద్దతు ఉండడం వల్లనే అటవీ యాజమాన్య హక్కుల చట్టం, సమాచార, ఉపాధి హామీ చట్టాలు తీసుకుని రావడం జరిగిందన్నారు.వామపక్షాలు లేకుంటే ప్రజల మేలు కోరే చట్టాలు వచ్చేవి కాదన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇష్టారీతిన వ్యవహరించడం వల్లనే ఇంటికి సాగనంపారని, ప్రజలను విస్మరించి పాలన చేసిన వారికి ఇక్కట్లు తప్పవని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపులో సీపీఐ ది కీలకపాత్ర అని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజాపాలన సాగించి ప్రజల సమస్యలు తీర్చాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. కమ్యూనిస్టులకు ఉద్యమాలు, పోరాటాలే కర్తవ్యం అని, ప్రజల మధ్య ఉండి పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం

రెండు రోజుల పాటు జరుగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా స్థాయి శిక్షణా తరగతులు శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ధర్మ సాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్ లో ఈ శిక్షణా తరగతులను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తొలుత శిక్షణా తరగతుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీపీఐ పతాకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ఎగురవేశారు.ఈ శిక్షణా తరగతులకు ఆదరి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా మార్క్సిజం పై నేదునూరి రాజమౌళి, పార్టీ నిర్మాణం పై మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి బోధించారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి నాయకులు లక్ష్మినారాయణ, ఆరెల్లి రవి, కొట్టెపాక రవి ఆద్వర్యంలో పాటలు పాడి చైతన్య పరిచారు.

# జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు.

● కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం చేసిన యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డీసీసీ కార్యాలయం లో కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం కొత్తగూడెం మున్సిపాలిటీ లోని ముక్తాబాయ్ మెమోరియల్ ట్రస్ట్ జ్యోతి అనాధ వృధా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో పేదల సమస్యల ప్రజా గొంతుకగా ప్రభుత్వంపై పోరాడిన మల్లు భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందు కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడిచి తనదైన పాత్ర పోషించారు. పీపుల్స్ మార్చ్ పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేసి.. ప్రజల కష్టాలు తెలుసుకుంటూ తామున్నామన్న అభయహస్తం ఇచ్చారు. ఆయన పాదయాత్రతో అటు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెచటం తో పాటు ఇటు పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహాన్ని నింపారని వారన్నారు.
పీపుల్స్ మార్చ్ పేరుతో 2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మధిర వరకు 1360 కిలో మీటర్ల మేర పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ.. కష్టసుఖాలు తెలుసుకుంటూ.. కాంగ్రెస్ పార్టీని జనాల్లోకి భట్టి తీసుకెళ్ళి నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటం లో భట్టి విక్రమార్క పాదయాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అజ్మీర్ సురేష్ నాయక్, 29వ వార్డ్ కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, కొత్తగూడెం టౌన్ ఓబీసీ అధ్యక్షుడు అమడగాని జయప్రకాష్, కొత్తగూడెం టౌన్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు యువజన కాంగ్రెస్ సెక్రెటరీ దావూద్, ప్రశాంతి నగర్ పంచాయతీ ఉపసర్పంచ్ ఆముదాల వెంకటకృష్ణ, పుంచిపల్లి మండల నాయకులు ఆఖరి కొమురయ్య, వినయ్, ఎడ్ల ఏలియా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, ఏలూరి రాందాస్, ఎలకపల్లి లక్ష్మయ్య, హరి సింగ్, మల్లేష్, గోవర్ధన్, జనార్ధన్, రామగిరి లక్ష్మణాచారి, షేక్ నిసార్, రామారావు, రవికుమార్, యువజన నాయకులు నరాల రాజేష్, దేవరపల్లి వంశీ, దీపక్, సందీప్, మహేష్, విజయ్, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాపాడుకొనుటకు ఉద్యమాలను తీవ్రతరం చేద్దాం.

ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు అరెల్లి కృష్ణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,** ది: 23-06-2024 నా ఇల్లందు పట్టణంలో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ జరుగుతున్న విస్తృత ప్రచారంలో భాగంగా శనివారం ఇల్లందు పట్టణంలోని మున్సిపల్ కార్మికులతో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు అరెళ్ళి కృష్ణ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న అనేక కార్మిక హక్కులను పాలకులు కాలరాస్తూ కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేయాలని చూస్తున్నారని, దానికి తోడుగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను వివిధ రంగాలను కార్పొరేట్లకు అప్పగిస్తూ ప్రభుత్వ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, అసంఘటిత కార్మికుల గురించి పాలకులకు కనీస ఆలోచన కూడా పోయిందని కాంట్రాక్ట్ వ్యవస్థలో మగ్గుతున్న కార్మికులను పరిమినెంట్ చేస్తామని గత ముఖ్య మంత్రి కేసీఆర్ 10 సంవత్సరాలు ఉరించి కనీసం న్యాయం చేయలేదని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస మాట కూడా మాట్లాడటం లేదని కార్మికుని శ్రమ దోచుకుంటూ కార్పొరేటర్లాను బాగు చేస్తున్న ఈ ప్రభుత్వాలపై కార్మిక హక్కుల కోసం, వాటి రక్షణ కోసం పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని అందుకొరకు జరిగే ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కౌన్సిల్ ని విజయవంతం చేయాలని వారు కార్మికులను కోరారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి బి రాంసింగ్, జి ఎల్ బి కే ఎస్ జిల్లా నాయకుడు బి ఎన్ కాంతారావు నాయకులు రాములు, వెంకన్న, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలోయ ప్రతిఘటన యోధురాలు కా..రాధక్క కు విప్లవ జోహర్లు.

భద్రాద్రి జిల్లా కమిటీ సభ్యులు, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**ది: 11-06-2024 నా అనారోగ్యంతో అమరురాలైన గోదావరిలోయ ప్రతిఘటన పోరాట యోధురాలు, సిపిఐ (ఎం-ఎల్) సీనియర్ నాయకురాలు కా..రాధక్క ఏ అక్కినేని నిర్మల సంతాప సభలు జూన్-12 నుండి 20 వరకు నిర్వహించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం పాల్వంచ పట్టణంలో కా..రాధక్క చిత్రపటనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా నాయక్ మాట్లాడుతూ......

కా..రాధక్క కమ్యూనిస్టు వాతావరణం కలిగిన కుటుంబంలో పుట్టి పెరిగి విద్యార్థి దశలోనే ఉద్యమ జీవితం ప్రారంభించి కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన మితవాద, రివిజనిస్టు ధోరణులను వ్యతిరేకిస్తూ సిపిఐ (ఎం-ఎల్) విప్లవ రాజకీయాల వైపు నిలిచి అజ్ఞాత జీవితాన్ని గడుపుతూ గోదావరి లోయ ప్రాంతంలో ప్రతిఘటన ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిందని ఈ తరుణంలో ఎందరికో స్ఫూర్తిదాయకంగా కా...రాధక్క నిలిచిందని, రాజ్యానికి కూడా ఒక టార్గెట్గా మిగిలిందని కా.. రాధక్కకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, గుండాల, ఇల్లందు ప్రాంతాలతో ఎంతో ఉద్యమ అనుబంధం ఉందని ఈ ప్రాంతాలను పోరాట కేంద్రాలుగా చేసుకొని అనేక పోరాటాలు నిర్వహించింది అని ఆ పోరాటలను నేటికీ ఈ ప్రాంత ప్రజానీకం మరువలేదని అంతటి ప్రజాదారణ కలిగిన కా..రాధక్క అని వారు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఉప్పరబోయిన రాముర్తి, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి బి రాంసింగ్, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లురి సుగుణ, పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం.

● మాజీ పార్లమెంటు సభ్యులు కేవీపీ రామచంద్ర.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**భద్రాచలం వంటి మారుమూల ఆదివాసి ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఆదర్శప్రాయం అని మాజీ పార్లమెంటు సభ్యులు కెవిపి రామచంద్ర అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలో రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి యొక్క అవార్డ్స్ నైట్ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తో కలిసి మాజీ పార్లమెంటు సభ్యులు కెవిపి రామచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవిపి నీ భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు శాలువాతో సత్కరిచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా కేవీపీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఈ ప్రాంత ప్రజలకు రోటరీ క్లబ్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి మారుమూల వెనకబడ్డ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవా సంస్థలు చేసే సేవలు అమూల్యమైనవని అభిప్రాయపడ్డారు. రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా బూసి రెడ్డి శంకర్ రెడ్డి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి రోటరీ క్లబ్ సభ్యులు పోస్టల్ నాగేశ్వరరావు కె ఎం ఎల్ రమేష్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం ముందుకు రావడం చాలా సంతోషకరం.

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్



**సీ కే న్యూస్ :** ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఆదివాసి గిరిజన కుటుంబాల జీవన మనుగడను కొనసాగించే సంస్కృతి, సంప్రదాయాలను మరిచి పోతున్న ఆదివాసి గూడెం లలో నేటి తరానికి తెలియజేయడాని కి ఒక వినూత్న ప్రయత్నంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం ముందుకు రావడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.
శనివారం తన చాంబర్లో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కత్లే శ్రీధర్ బృందం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని మర్యాదపూర్వకముగా కలిశారు. అంతరించిపోతున్న ఆదివాసి కళలపై ఆదివాసులకు అవగాహన పరుస్తూ వారిని ఆదివాసీ సంస్కృతి నృత్యాలను నేర్పిస్తూ సంస్కృతి సంప్రదాయాల పట్ల కళ నైపుణ్యాన్ని పెంచే విధంగా కృషి చేయడమే కాక దీనిపై డాక్యుమెంటరీ చేసి భావితరాలకు అందించే ఉద్దేశంతో ముందుకు రావడం చాలా గొప్ప విషయం అని ఈ సందర్భంగా వారిని అభినందించి సంస్కృతి సాంప్రదాయాలను ఆదివాసి గిరిజన కుటుంబాలు కాపాడుకునే విధంగా గిరిజన యువకులు ముందుకు రావాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ గురుకుల వెంకటేశ్వర రాజు, ఆదివాసి కళా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సోయాం విక్రమ్, ఐటీడీఏ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి,రేలా కళా బృంద నాయకురాలు సుధారాణి, కార్యదర్శి ఆనంద్, తిరుపతి, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓణీల -అలంకరణ వేడుకలకు హాజరైన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథీరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామంలో (మేడేపల్లి నరసింహారావు గారి కుమార్తె అమూల్య) గార్ల ఓణీల- అలంకరణ వేడుకలు %=ఖ% ఫంక్షన్ హాల్ నందు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోతురాజు నాగరాజు, మోదుగు సుగుణ రావు, మోదుగు ఆదాం, మంద సురేష్, గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది

# పేదలందరికీ ఇళ్ల స్థలాలు, సాగు భూములను పంపిణీ చేయాలి- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు






**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:**పెంట్లవెల్లి మండల కేంద్రంలో శనివారం సిపిఎం శిక్షణ తరగతులు సిపిఎం జిల్లా నాయకులు ఈశ్వర్ అధ్యక్షతన జరిగాయి. ఆ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో సర్వే నెంబర్ 22 , 27 లలో ఉన్న 14 ఎకరాల 36 గంటల భూమిని, 449 లో ఉన్న 62 ఎకరాల సాగు భూములను పేదలందరికీ పంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దాదాపు 20 సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసి పంపిణీ చేయలేకపోవడంతో 2023 సంవత్సరంలో ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో పేదలందర్నీ సమీకరించి పెద్ద ఎత్తున రెండు నెలల పాటు ఆందోళన పోరాటాలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని లబ్ధిదారులను గుర్తించి పేదలందరికీ ఇళ్ల స్థలాలు,సాగుభూమి ఎందుకు పంచరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇళ్ల స్థలాలు సాగు భూములను పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే పేదలందరిని సమీకరించి భూ పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు హనుమంతు, ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు తరుణ్ ,ఎల్ల గౌడు. శ్రీనివాసులు, డి రవి, తిమ్మ స్వామి, గోపాల్, నాయకులు పి రాజు, గోవిందమ్మ, వెంకటమ్మ, మైముద్, శాలమ్మ, పెంటయ్య, గోవిందు, లక్ష్మయ్య, ఆదిలక్ష్మి, ఎల్లయ్య, సురేష్ ,భాను ప్రసాద్ ,కార్తీక్, భాను కుమార్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# రామచంద్ర పురం నుండి ఒరిస్సా కు తాబేళ్లు అక్రమరవాణా.



**సీ కే న్యూస్ రంపచోడవరం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఫోక్స్ పేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రామచంద్ర పురం నుండి ఒరిస్సా కు తాబేళ్లు అక్రమరవాణా అవుతుందని రాబడినా సమాచారం మేరకు రేంజ్ అధికారి తన సిబ్బందితో కారు చెక్ పోస్ట్ వద్ద ఆపేందుకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్ళిపోడంతో దానిని వెంబడించగా ఇద్దరు వ్యక్తులు రంపచోడవరం సుద్దగొమ్మి గ్రామసమీపంలో కారుని నుండి దిగి వెళ్లిపోయారని కారును తనిఖీ చేయగా దానిలో 13 గొనేశంచుల్లో సుమారు 397 తాబేళ్లు గుర్తించామని వీటిని తాబేళ్లు పాపికొండలు అభయారణ్యం లో సురక్షితమైన ప్రదేశంలో విడిచిపెడతామని డీఎఫ్ఓ నరేంద్ర మీడియాకు తెలిపారు.

## జూలూరుపాడులో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

• నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో
వైరా నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు మాలోత్ రాందాస్ నాయక్ %మీూా% ఆదేశానుసారంగా
కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు జూలూరుపాడు మండల సొసైటీ,( %ూూజూ%) చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ అధ్యక్షతన
వైరా నియోజవర్గం జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్అధ్యక్షతన ఘనంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మరియు జూలూరుపాడు మండలం గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో
వెంగన్నపాలెం %వీూజ%దుద్దుకురి మధుసూదన్ రావు ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,
,నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరావు, లకావత్ లచ్చు నాయక్,పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, హతిరం, వాంకుడోత్ కిషన్, రోకటి సురేష్ , చీమలపాటి బిక్షం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, రాంబాబు, గోపు రామకృష్ణ, చౌడం నరసింహారావు, రామ్ శెట్టి నాగేశ్వరరావు, ధరావత్ నాగేశ్వరరావు హలొత్తు,రఘు, శారద, గుగులత్ భాస్కర్, ప్రియాంక, సుమలత,వేమూరి కనకయ్య,చౌడం వెంగళరావు, రమేష్ బాబు,మిరియాల కిరణ్ కుమార్, ఇల్లంగి సుందర్ రావు,పత్తిపాటి మోహన్, మాడుగుల నాగరాజు,నారాపోగు వెంకటేశ్వర్లు, మచ్చ సురేందర్, ఇస్రం కిట్టు, మందా సురేష్ శేఖర్, సాంబ,మర్రి నరసింహారావు, మందా దేవేందర్, లక్ష్మీ ,జ్యోతి, లక్ష్మి, పార్టీ కార్యకర్త లు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల నిలయంగా మారిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

AISF జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ



సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్ హాథిరాం నాయక్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు పూర్తి వస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా బాధాకరమైన ఆయన ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు
విద్యాశాఖ మంత్రి నీకేటా ఇస్తే కొంతవరకైతే సమస్యలు తగ్గుతాయని ఆయన అన్నారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యా శాఖ మంత్రి ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు ఈరోజు జూలూరుపాడు మండలం వ్యాప్తంగా అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి ఆధ్వర్యంలో స్కూల్లను సందర్శించడం జరిగింది అందులో భాగంగా నర్సాపురంలో ఉన్న పాఠశాలనే సందర్శించారు సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టంగా ప్రారంభించిన మన ఊరు మన మనబడిలో నాలుగు గదులు ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న లవడా రాములు నాయక్ 2021లో పాఠశాలలో పనిలో పూర్తయ్యాయి అని చెప్పి ప్రారంభించడం జరిగింది ప్రారంభించినాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో విద్యార్థులు అందుబాటులో రాని పరిస్థితి స్కూల్ విద్యార్థులు అనేకవస్థలు పడుతుంటే విద్యాశాఖ అధికారులు నిమ్మకునేట్టు వివరించడం చాలా బాధాకరమైన విషయం ఆవేదన వ్యక్తం 2024-25 విద్యా సంవత్సరానికి ప్రారంభమైంది విద్యాశాఖ అధికారులు నిమ్మకునేటట్లు విహరిస్తున్నారని చెప్పి ఆయన ఆవేదన వ్యక్తం అదేవిధంగా మండల వ్యాప్తంగా పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు భయానకంగా ఉన్నాయని, తరగతు గదులలో కిటికీలకు సరైన డోర్లు లేవని అన్నారు. పాఠశాలలకు చుట్టూ అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందన్నారు. నీటి కుళాయిలు విరిగి, శిథిలావస్థకు , పాఠశాలలో నీటి సమస్య అతి ప్రధాన సమస్యగా ఉందని,తరగతి గదులలో ఉన్న అనేక బెంచ్ లు విరిగి, ఊడిపోయి ఉన్నాయని, తరగతి గదులలో పై పెచ్చులు ఊడుతున్నాయని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ ను కాకుండా దీర్ఘకాలిక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మత్తులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం ద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులను చేయవచ్చున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను గుర్తించి, అంశాల వారీగా ఎంపిక చేసి ఆయా పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆ పనులన్నింటినీ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారానే జరిగేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ ఆధీనంలో ఉండే జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్టీ) నిధుల్లో నుంచి పాఠశాలల అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయాలని కోరారు..

# ఎమ్మెల్యే కూనంనేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బృందం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,కార్మిక, కర్షక, పేద ప్రజల పక్షపాతి కొత్తగూడెం శాసనసభ్యులు గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు జన్మదినం సందర్భంగా భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం మరియు అభ్యుదయ కళా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న విశిష్టమైన సేవలు కలకాలం వర్ధిల్లాలి ! భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం మరియు అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్. గత 50 సంవత్సరాలుగా కొత్తగూడెంలో అనునిత్యం కార్మికులకు కర్షకులకు పేద ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కమ్యూనిస్టు పార్టీ గొప్ప యోధుడిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా కొత్తగూడెం శాసనసభ్యుడిగా
సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, అలుపెరుగని కార్మికుడిగా సుఖ మెరుగని శ్రామికుడిగా, సామాజిక చైతన్యం కోసం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం
కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం దేశ రాజకీయాల్లో కూడా లౌకికవాదం, ప్రజాస్వామిక విలువల పరిరక్షణ కోసం , తెలంగాణ ప్రభుత్వానికే సలహాలనిస్తూ , ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలకు అందరికీ పెద్దన్నగా పాత్ర వహిస్తూ, ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా అహర్నిశలు కృషి చేస్తూ అందిస్తున్న విశిష్టమైన సేవలు బహు ప్రశంసనీయం అభినందనీయమని వారు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని , వారు అందిస్తున్న విశిష్ట సేవలు కలకాలం వర్ధిల్లాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం,, అభ్యుదయ కళాసేవ సమితిల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజ సేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు.
శుక్రవారం కొత్తగూడెం శాసనసభ్యులు గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు జన్మదినం సందర్భంగా సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆచార్య డాక్టర్





మద్దెల శివకుమార్ నేతృత్వంలో తమ సంఘ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని గజమాలతోనూ పూలమాలలతోనూ శాలువాలతోను ఘనంగా సత్కరించి అభినందించారు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్న కూనంనేని శ్రీరాముడైతే వారికి అన్ని విషయాల్లో అండదండలుగా చేదోడువాదోడుగా, వారి అడుగులో అడుగు వేసి నడుస్తూ ,సొంత తమ్ముడిగా, లక్ష్మణుడిగా విశిష్ట సేవలు అందిస్తున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్, అభ్యుదయ వాది, మనందరికీ అభిమాన పాత్రుడు, సీ పీ ఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె సాబీర్ పాషాని కూడా పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.
ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ తాను హైదరాబాదులో కళాశాల విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు పి డీ ఎస్ యు లో క్రియాశీలకంగా పని చేశానని , తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గౌరవనీయులు భట్టి విక్రమార్క , మరియు మల్కాజిగిరి ఎంపీ గౌరవనీయులైన ఈటల రాజేందర్ తన కళాశాల మిత్రులని , తనలో లెఫ్ట్ భావాలు అధికంగా ఉంటాయని , అందువలన కూనంనేని యూత్ కమిటీలో చమన్ బస్తి నుండి అధ్యక్షుడిగా 1980 నుండి 1990 వరకు పనిచేశానని, అందువలన కూనంనేని తనకు అత్యంత సన్నిహితంగా తెలుసునని. ఒక సామాన్య వ్యక్తిగా ప్రారంభమైన వారి ప్రస్థానం , వారి యొక్క కఠోర పరిశ్రమ అంకితభావం కృషి దీక్ష దక్షతలతో , విస్తృతమైన మానవ సంబంధాలతో వారిని అత్యున్నత స్థాయి లకు చేర్చినాయని, నిష్కల్మషవాదిగా , నిరాడంబరుడుగా, భోళా శంకరుడు గా, పోరాటాల యోధుడిగా, అభ్యుదయ వాదిగా, కుల మతాలకు అతీతుడుగా, మహా మేధావిగా, అభివృద్ధి సాధకుడిగా , అశేష ప్రజల అభిమాన ధనుడిగా శ్రీ కూనమనేని జీవితం ధన్యమని ,చరితార్థమని , వారి సేవలు చరిత్ర పుటలలో శాశ్వతంగా నిలిచిపోతాయని ఆచార్య డాక్టర్ మద్దెల అభినందించారు.
ఈ ఘనమైన ఆత్మీయ సత్కారానికి ఎమ్మెల్యే కూనంనేని ప్రతిస్పందిస్తూ తాను సన్మానాలకు చాలా దూరమని కానీ తన అత్యంత సన్నిహితులు ప్రియమైన అభిమాని, సామాజిక చైతన్య వాది కవి సినీగీత రచయిత నాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ నిత్య కృషీవలుడు ,పరోపకారమే పరమార్థంగా జీవించే
ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ యొక్క అత్యున్నతమైన ఆదరాభిమానాలను కాదనలేకపోయానని , వారికి వారి బృందానికి సదా సదా కృతజ్ఞుడనని, ఈ సత్కారాలు ఈ అభినందనలు , అలుపెరుగని తన సేవా పోరాటంలో టానిక్ గా పనిచేస్తాయని తద్వారా ఇంకా ఎక్కువ పట్టుదలతో, శక్తిసామర్థ్యాలతో ప్రజా సేవ చేయడానికి చేయూతనిస్తాయని ఆనందాన్ని వ్యక్తపరిచారు
ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎస్ కే సాబీర్ పాషా, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు , సంఘ గౌరవ సలహాదారులు రిటైర్డ్ సింగరేణి జిఎం అందెల ఆనందరావు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, సంఘ గౌరవాధ్యక్షులు స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జోసెఫ్ రవికుమార్ , రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్ , జిల్లా మైనారిటీ అధ్యక్షులు తోట సల్మాన్ ఖాన్ ,సంఘ రాష్ట్ర నాయకురాళ్లు మునీల , బడికెల పుష్పలత, కొచ్చర్ల కమల రాణి, కల్పన , అంబేద్కర్ సంఘ యూత్ నాయకులు మద్దెల ఆదర్శ్, మద్దెల సాయి సుధీర్, కేదాసి కిరణ్ , సుమన్, చింటూ తదితరులు పాల్గొన్నారు

## మదీనానగర్ లో సింగరేణి ఉచిత వైద్య శిభిరం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ పంచాయితీ పరిధిలోని మదీనా నగర్ మరియు ఎస్సి కాలనీ బస్తీలలో శనివారం సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది.
సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా మదీనా నగర్ బస్తీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి మొత్తం 72 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిభీరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరిగింది అని డిజిఎం పర్సనల్ మరియు అధికార ప్రతినిధి ఎస్ రమేశ్ తెలియచేసారు.
ఈ వైద్య శిబరంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులు రవి కుమార్ పేషెంట్ లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎంతాగానో ప్రబలుతున్నాయి. వాటి నుంచి కాపాడుకోవడానికి గాను ప్రజలందరు ఇంటా బయట పరిశుభ్రతను పాటించాలి. ఏదైనా ఆహారం తీసుకున్న ప్రతి సారి తప్పనిసరిగా చేతులను శుభ్రపర్చుకోవాలి. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు దోమల వల్ల సోకుతాయి కాబట్టి ఇంటి పరిసరాల్లో పూల కుండిల్లో, మురికి కాలువల్లో నీరు నిలువ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. కాచి వడబోసిన నీటిని తాగాలి, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది బి రూపశ్రీ, నాగసాయి, పవన్ రాజ్ మరియు మదీనా నగర్ మరియు ఎస్ సీ కాలనీ బస్తి పెద్దలు మహమూద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంపత్ నగర్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయం శంకుస్థాపన.



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జూన్ 15,
సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయము సంపత్ నగర్ లో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమాలకు కేంద్రబిందువైన ఆదివాసీలకు త లలో నాలుకల పనిచేసి పోడు భూములు. ఇతర సమస్యలు పరిష్కారంలో ముందు బాగాన నిలబడిన సిపిఐ యం ఎల్ న్యూడెమోక్రసీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఒక పార్టీ కార్యాలయము అవసరమని భావించి శనివారం శంకుస్థాపన చేయటం జరిగిందని వారు అన్నారు .ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం ప్రధానంగా గిరిజన ప్రజల కోసం జీవితాంతం పనిచేసి ప్రాణాలర్పించిన చింతా లక్ష్మి ప్రాంతం కావడం ఈ ప్రాంతంలో ఇప్పటికీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఒక వేదిక అవసరమని ఈ ప్రాంతంలో న్యూ డెమోక్రసీ కార్యాలయం అవసరమని భావించి ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టామని ఈ యొక్క కార్యాలయముకు ప్రజలు .మేధావులు. విద్యార్థి యువజనలు సహాయ సహకారాలు అందించి ఈ కార్యాలయము పూర్తి కావడానికి ఆర్థికంగా హార్దికంగా సహకరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూ లి సంఘం( ఏఐ కె ఎం ఎస్ )మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు. గుగులోతు రామచందర్ నాయకులు వినోద్ .సమ్మయ్య వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి : అఖిలపక్షం




సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 15,వ్యవసాయానికి పెట్టుబడుల నిమిత్తం బ్యాంకులు స్కెల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరుతూ శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులతో కలిసి టేకులపల్లి మండలం బోడు లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బేతంపూడి సోసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతు కొత్తగా పోడు పట్టాలు, రెవిన్యూ పట్టాలు పొందిన రైతులకు రుణాలు వెంటనే మంజూరు చేయాలనీ స్కెల్ అఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు పంట సాగుకోసం రుణాలు ఇవ్వాల్సిన నిబంధనలు ఉన్నప్పటికి బ్యాంకురులు ఇవ్వడం లేదన్నారు... రుణాలు ఇవ్వకపోవడం, అందకపోవడం వల్ల ఎక్కువ వడ్డీకి ప్రవేట్ వ్యక్తుల దగ్గర తెస్తూ పెట్టుబడి అవసరాలు తీర్చుకుంటున్నారు అని అన్నారు తక్షణమే కొత్తపోడు, రెవిన్యూ పట్టా, రైతులకు రుణాలు ఇవ్వాలని బ్యాంకు మేనేజర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పి.వీరభద్రం, ఎట్టి ప్రసాద్, బి . శివ, మోదులగూడెం, బర్లగూడెం రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 15,
టేకులపల్లి మండలం గోలియా తండ పంచాయతీ పరిధిలోని ఉన్నత ప్రభుత్వ పాఠశాల కాంప్లెక్స్ పరిధి నందు ఉన్నటువంటి ఎంపీపీ ఎస్ బేతంపూడి, ఎంపీపీ ఎస్ వెంకట్య తండా పాఠశాలను ఆకస్మికంగా ప్రధాన ఉపాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్ తనిఖీ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు , యూనిఫాంలు అందజేయాలని ఆదేశించడం జరిగినది.ఎంపీపీ ఎస్ గోలియా తండ స్కూల్లో కూడా తనిఖీ చేయడం జరిగింది.



# భద్రాచలం ఐటీడీఏ పిఓ ప్రతీక్ జైన్ వికారాబాద్ కలెక్టర్ గా బదిలీ.

## ఎన్ లక్ష్మీపూర్ గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించిన ఐటీడీఏ పీఓ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15:** గిరిజన గ్రామాలలో అధికారిక పర్యటనలో భాగంగా కొన్ని నెలల క్రితం దుమ్ముగూడెం మండలం సింగవరం మరియు ఎన్ లక్ష్మీపూర్ గ్రామాలలో పర్యటించిన సమయంలో గిరిజన రైతులు తమ గ్రామాలకు కరెంట్ లేక ఇబ్బంది పడుతున్నామని తన దృష్టికి తీసుకురాగా ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు.

శనివారం దుమ్ముగూడెం మండలంలోని సింగవరం ఎన్ లక్ష్మీపురం గ్రామాలలో విద్యుత్ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించిన పనులను ఆయన పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల రైతులు కరెంటు సౌకర్యం లేక వాగు నీటి పైనే ఆధారపడి పంటలు పండించు కునేవారని బావులు ఉన్న కరెంటు సౌకర్యం లేక డీజిల్ తో మోటార్లు నడిపించుకునే వారని ఖర్చు ఎక్కువ ఆదాయం తక్కువ రావడం వలన రైతులు నష్టపోతున్నారని నా దృష్టికి రావడంతో వెంటనే కరెంటు వారిని పిలిపించి ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ప్రత్యేకమైన గ్రాఫ్ తయారు చేయించి ఎంపీడీసీఎల్ వారిని సంప్రదించి వారి ద్వారా సబ్సిడీని ఉపయోగించి ఆ రెండు గ్రామాలలో ని 117 మంది రైతులకి విద్యుత్ సౌకర్యం కల్పించామని ఆయన అన్నారు. విద్యుత్ శాఖ వారి సబ్సిడీతో కలుపుకొని ఐటీడీఏ సహకారంతో 18 లక్షల రూపాయలతో ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి గిరిజన రైతుల బాధలను తీర్చడం జరిగిందని అన్నారు. ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించ డానికి ఎంపీడీసీ ఎల్ అధికారులకు తగు సూచనలు ఇస్తూ గ్రౌండ్ లెవెల్ లో ఐటిడిఏ అగ్రికల్చర్ ఆఫీసర్ కి మానిటరింగ్ చేస్తూ త్రీఫేస్ లైన్ తో పాటు 25 కే.వి ట్రాన్స్ఫార్మర్లు 8 ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 11 కెవి కరెంట్ లైన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.

కరెంటు రాగానే అశ్రద్ధ చేయకుండా సులభతరమైన పంటలు అనగా మొక్కజొన్న రాగులు, పల్లీలు సజ్జలు, జొన్నలు వంటివి పంటలు పండించి అధిక లాభాలు గడించాలని అలాగే మీ తోటి రైతులకు సహకారం అందించి వారిని కూడా వృద్ధిలోకి వచ్చేలా సహకరించాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం ఆ గ్రామంలోని రైతులు పి ఓ ని ఐటీడీఏ అధికారులకు ఎంపీడీసీఎల్ అధికారులకు చిరు సత్కారం చేసి ఆనందం వ్యక్తం చేశారు.

కోరిన వెంటనే ఆ రెండు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అహర్నిశలు పాటుపడిన విద్యుత్ అధికారులకు ఐటిడిఏ యూనిటీ అధికారులకు గ్రామ రైతుల సమక్షంలో పి ఓ అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ ఏపీవో పవర్ మునీర్ పాషా కరెంట్ డి ఈ జీవన్ కుమార్ ఏడి వేణు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

- వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జన్మదిన వేడుకలు



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాతిరాం నాయక్:** ఖమ్మం జిల్లా వైరా మండలం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు భట్టి విక్రమార్క మల్లు జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ అధ్వర్యంలో కేక్ కట్ చేసిబాణాసంచా కాల్చి పుట్టిన రోజు వేడుకలు వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా పమ్మి అశోక్ మాట్లాడుతూ

జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గార్కి జన్మదిన శుభాకాంక్షలు...

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రజా శ్రేయసుకై నిరంతరం పరితపించే గొప్ప నాయకుడు ముందుచూపున్న అపర భగీరథుడు మన పట్టు వదలని విక్రమార్కుడు తెలంగాణ రాష్ట్ర దిక్సూచిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకత్వం కలిగిన విక్రమార్కుడు పుట్టినరోజు సందర్భంగా వారికి ఆయురారోగ్యాలు కలిగించి సుఖ సంతోషాలతో ఇంకా ఉన్నతమైన శిఖరానికి ఎదగాలని కోరుకుంటూ భట్టి విక్రమార్క మల్లు గారి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న

ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, పాలేటి నరసింహరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, బోళ్ళ గంగారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, చింతనిప్పు మాధవరావు, పెద్దపోలు లక్ష్మయ్య, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, కర్నాటి హనుమంతరావు, జవ్వాజి నాగరాజు (ఫ్లెక్స్), బత్తుల శ్రీను, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తోటకూర గోపి, తుళ్లూరి శరత్ చౌదరి, పువ్వాళ్ళ రాము, మోదుగు మురళి, బండారు నాగరాజు, వేముల కుమార్, మోదుగు లక్ష్మయ్య, షేక్ రహీమ్ (పండు), షేక్ ఖమ్మం మీరా, షేక్ అఫ్జల్, కొమారనేని కిరణ్, మాడపాటి కిషోర్, గరిడేపల్లి వేంకటేశ్వర్లు, దరవత్ శంకర్ నాయక్, తోటకూర వీరాబాబు, నారవనేని గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, రాము, తేజవాత్ రవి, మురళి, షేక్ సైదా, కే. సతీష్, మున్న యాదవ్, రాచబంటి నాగరాజు, ఉబ్బనపల్లి నాగరాజు, ముత్తమల కృష్ణ, కుదురుపాక శ్రీహరి, నాగరాజు, పండు, రవి తదితరులు పాల్గొన్నారు..

# పెద్దమ్మ తల్లి జాతర పండుగకు హాజరైన ఎంపి ఈటెల రాజేందర్..



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 15:** మండలంలోని కొండమడుగు గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఆరవ పండగ ఏడవ వార్షికోత్సవం బోనాల పండగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాషబోయిన పెంటయ్య ముదిరాజ్ మాజీ జడ్పీటీసీ గారు ఆలయ కమిటీ చైర్మన్ అరిగే వెంకటేష్. పెంటబోయిన రాము. ప్రధాన కార్యదర్శి కనకబోయిన నాగరాజు. కనకబోయిన గోపాల్ ఆర్మళ్ళ జంగిర్. భోనగిరి బాలరాజు. పొన్న మహేష్. రాజమల్లెష్ పాల్గొన్నారు ప్రజా ప్రతినిధులు భక్తులు ముదిరాజ్ సంఘం సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్..



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 15:** సీనియర్ జర్నలిస్ట్ తిప్పారం కనకయ్య మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ ఇటీవల మరణించగా శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ , జర్నలిస్టు సంఘ నేతలు చీర మహిపాల్, మీస వెంకటేశం లతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా తాను నమ్ముకున్న జర్నలిజం ద్వారా సమాజ హితం కోసం పాటుపడుతున్న తిప్పారం కనకయ్య కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, జర్నలిస్టు సంఘాలు,ప్రజా సంఘాలు అండగా ఉంటాయన్నారు.

# రాజపేటలోని పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డి...





**సి కే న్యూస్ (సంపత్) జూన్ 15:** రాజపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి ఆకస్మాకంగా సందర్శించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సందర్శన ఉన్న కారణంగా సభా వేదిక పరిశీలన, సన్నాహక సమావేశం నిర్వహించి ఎంఈఓ జంగిటి కృష్ణకి, ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి లకు సభా నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద పాఠశాలలో జరుగుతున్న పనుల పురోగతిని, మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి ,మండల విద్యాశాఖ అధికారి జంగిటి కృష్ణ, సి. ఎం. ఓ. పెసరు లింగారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆహ్వాన పత్రిక......



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 15,**
ఆలేరు పట్టణ కేంద్రంలో గల శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆహ్వాన పత్రిక ఆలేరు మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ కు అందజేసిన జిల్లా అధ్యక్షులు సారాబు సంతోష్ కుమార్, ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి ఆంజనేయస్వామి, జిల్లా కోశాధికారి తోట ప్రశాంత్, యువజన నాయకుడు బచ్చు మణికంఠ, ఆలేరు పుర ప్రముఖులు సాగర్ రెడ్డి, పాశికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, సంపత్ , ఉప్పలయ్య, పుట్ట పవన్ పాల్గొన్నారు.

# బడిబాటలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత

- కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో
- ఇష్టపడి చదవండి మంచి ఉన్నత స్థితికి ఎదగండి
- ప్రజా ప్రభుత్వంలో విద్య పై ప్రత్యేక శ్రద్ధ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**సి కే న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని సమాజంలో తలెత్తుకొని బ్రతకగలు గుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

శనివారం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డితో కలిసి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా విద్యాలయాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గతంలో మేము చదువుకునేటప్పుడు ఎలాంటి వసతులు లేనప్పటికీ కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి చదువుకునే వాళ్ళమని నేడు ప్రభుత్వం పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలలో కొన్ని పాఠశాలలో పదవ తరగతిలో జీరో రిజల్ట్ రావడం సరికాదన్నారు. పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే ఒక్క ప్రభుత్వంతోనే కాకుండా అధికారులు, రాజకీయ నాయకుల తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్, చప్రాసి పనులు నిర్వహిస్తున్నవారు ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందలేదని,సంవత్సరాల తరబడి పాఠశాలల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వారి సమస్యల పైన అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. కొత్తపేట గ్రామ పాఠశాలల అభివృద్ధి కోసం గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ కుటుంబం ఎంతో కృషి చేసిందని తెలిపారు. మీరు నచ్చిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నందున పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీటీసీ పసుల మల్లేష్ యాదవ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరు జగదీశ్వర్, మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ,నాయకులు శ్రీధర్ రెడ్డి సురేష్ రెడ్డి, అంజయ్య మరియ విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కాట్నపల్లిలో చిన్నారి అత్యాచారం, హత్య ఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి, పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత......



**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 15,** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్ లో చిన్నారి తల్లిపై జరిగిన అత్యాచారం,హత్య ఘటనపై సమగ్రమైన దర్యాప్తు జరిపించి, నిందుతున్ని చట్ట ప్రకారంగా కఠినంగా శిక్షించాలని, ఎన్నో సార్లు ఎన్నో ఘటనలు జరిగినప్పటికీ రైస్ మిల్ యాజమాన్యం పట్టింపు లేకుండా వ్యవహరించడాన్ని లేబర్ డిపార్ట్ మెంటు పై ప్రభుత్వం,సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.సీత డిమాండ్ చేశారు. అనేక రకాల డ్రగ్స్ కు యువత బానిసలు కావడానికి కారణం ప్రభుత్వాలు, పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని,డ్రగ్స్ ను నిషేధించాలని, యువత ఇలాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజానికి,ప్రజలకు ఆటంకాలు కలిగించే విధంగా వ్యవహరించడం సమశానికి హాని కలుగుస్తుందని అన్నారు. అత్యాచారానికి, హత్యకు గురైన చిన్నారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. పొరుగు రాష్ట్రాల నుండి వలస కూలీలకు అన్ని విధాలుగా సౌకర్యాలు, పనికి తగిన కూలీ రేట్లు చెల్లించేలా కార్మిక శాఖ, ప్రభుత్వం తగిన విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా మెడికల్ బోర్డు.

- అనారోగ్య సమస్యలు ఉంటేనే అన్ ఫిట్.
- ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని ప్రలోభ పెట్టే వారిని నమ్మొద్దు.
- సింగరేణి కార్మికులను మోసగించే వారిని కటకటాల్లోకి పంపుతాం.
- చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 15,అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేకపోతున్న కార్మికుల కోసం ప్రతినెల నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతి కార్మికుడిని తప్పని సరిగా అన్ ఫిట్ చేయడం జరుగుతుందని, ఈ విషయంలో ఏ ఇతరుల ప్రమేయం ఉండదని సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.

కొందరు మోసకారులు కార్మికుల వద్దకు వెళ్లి మెడికల్ బోర్డులో ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని, వారసుల కు ఉద్యోగాలు పెట్టిస్తామని ప్రలోభపెడుతున్నట్లు తెలుస్తోందనీ, ఇటువంటి మోసకారులను ఎవరూ నమ్మవద్దని హెచ్చరించారు. సింగరేణి మెడికల్ బోర్డును పారదర్శకంగా నిర్వహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని.. అక్రమార్కులు ఎవరైనా సరే ఉక్కు పాదం మోపాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. అలాగే సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), నేర దర్యాప్తు సంస్థ (సీఐడీ)లు కూడా సింగరేణి మెడికల్ బోర్డు పై ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.



మెడికల్ బోర్డు ప్రక్రియలో అవినీతికి ఎక్కడా ఆస్కారమే ఉండదని.. మాయ మాటలతో మోసగిస్తున్న వారు ఎదురైతే వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ అధికారులకు 9491144104 నెంబరు కు ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారానైనా తెలియజేయొచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంటాయన్నారు. నిజంగా అనారోగ్య సమస్యలు ఉన్న కార్మికులను మెడికల్ బోర్డు తప్పని సరిగా అన్ ఫిట్ చేస్తుందని తెలిపారు. మెడికల్ బోర్డు నిర్వహణతో పాటు సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా కొత్త ఉద్యోగాల కోసం నియామక ప్రక్రియ ప్రారంభించిందనీ, ఈ విషయంలో కూడా ఎవరైనా మోసకారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మభ్యపెడుతున్నట్లయితే వారిపై సింగరేణి విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యంత పారదర్శకంగా సింగరేణిలో ఉద్యోగ నియామక ప్రక్రియ ఉంటుందని, ఎటువంటి రికమండేషన్ లకు, ప్రలోభాలకు అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు.

సింగరేణి కార్మికులను వంచించే వారిపై కఠిన వైఖరి అవలంబించడం జరుగుతుందని.. ఏసీబీ, సీఐడీ విచారణ ద్వారా జైలుకు పంపడం జరుగుతుందన్నారు. గతంలో ఈ విధంగా చేసిన కొందరి పై విచారణ జరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

## రామాలయ నిర్మాణానికి గుగులోతు నాగేశ్వరరావు 40వేలు విరాళం..



ఖమ్మం / తల్లాడ జూన్ 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్

కొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామంలో రామాలయ నిర్మాణానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి 40 వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దేవాలయం నిర్మాణానికి తనవంతుగా విరాళం అందించినట్లు తెలిపారు. విరాళం అందించిన నాగేశ్వరరావుని ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత.

కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత అని దీనిపైన ప్రజలకు అవగాహన తీసుకు రావడానికి ప్రతి సంవత్సరం జూన్ 12వ తేదీన ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. పేదరికం మరియు ఆర్థిక ఇబ్బందుల వలన చాలామంది పిల్లలు చదువులు మధ్యలో మానేసి ఇటుక బట్టీలలో పరిశ్రమలలో బేకరీ షాపులలో పనిచేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారి సమస్యలను తెలుసుకుని బడిలో చేర్పించాలని తెలిపారు. ప్రమాదకర వృత్తులలో పనిచేయడం వలన వారు శారీరకంగా మరియు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. బాల కార్మికులతో వెట్టి చాకిరీ చేయించడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాలల పట్ల అనుచితంగా వ్యవహరిస్తూ వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకునే వారిని నిలువరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, కాసాని రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతలక్ష్మి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..

గోగుల రాఘవ ఆధ్వర్యంలో వేడుకలకు హాజరైన గోవిందు శ్రీనివాసరావు, తుమ్మలపల్లి రమేష్..



ఖమ్మం / తల్లాడ జూన్ 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలను తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఆదేశాల మేరకు తల్లాడ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోగుల రాఘవ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరంతరం శ్రమించారని గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రంతో పాటు జిల్లాను అని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరు వెంకటేశ్వర్లు(లోకల్ కేవీ), మాజీ వార్డ్ మెంబర్ సూదా నరసింహారావు, నాయకులు రావుల గోపి గౌడ్, ఎండి బాబు, షేక్ యాకుబ్ పాషా, తోట రామారావు, ముస్తా, శ్రీను, గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నరసింహులు, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, రాఘవేందర్ గౌడ్, చెట్ల వెంకటేష్ , గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేవీపీని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.

సీనియర్ కాంగ్రెస్ నేత సివికే రావు గృహాన్ని సందర్శించిన కెవిపి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దివంగత ముఖ్య మంత్రి వైఎస్ఆర్ ముఖ్య సలహాదారులు కెవిపి రామచంద్ర రావు భద్రాచలం వచ్చిన సందర్భంగా టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. చర్ల మండల కేంద్రంలోని ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కళాకారులు దివంగత సివికే రావు స్వగృహాన్ని సందర్శించి కుటుంబసభ్యులు పరామర్శించి సభా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించి, సివికే రావు తో ఉన్న అనుబంధాన్ని గురించి గుర్తు చేసుకున్నారు అని సివికే రావు కుమారుడు సి వి కే సతీష్ తనకెంతో సన్నిహితులని వారి అనుబంధం ఎనలేనిదని ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం సివికే రావు కుటుంబ సభ్యులు కెవిపి రామచంద్ర రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాలా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ , మండల అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి ఇర్ప శాంత , ఎంపీటీసీ పద్మ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమకుర్తి విజయ్ నాయుడు, భద్రం భాస్కర్ , ఇర్ప శ్రీను, సుందర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకట రమణ రెడ్డి, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, వరుణ్ , వాసిరెడ్డి సాంబశివరావు , సుంకర శేషు, చర్ల కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళి , తడికల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వర్షం కోసం వరుణ్ దేవుని నీళ్ల బిందెలతో వేడుకున్న గోలిగూడెం. గ్రామం ప్రజలు



సికే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 15.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోలిగూడెం గ్రామంలోని ఆడపడుచులు వర్షాధారణ కోసం ఓరుని దేవున్ని కోరుతూ వానలు పడాలని వర్షాలు కురిసి పంటలు పండాలని అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు ఆడపడుచులు బిందెలతో పాల్గొని నీళ్ల బిందెలతో ప్రదర్శన నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పిన్నింటి ఉమారాణి మన్యం రామా కొంచెం సుజాత కొంత%శీ% విజయ కంచి లావణ్య కొంతం లక్ష్మమ్మ పి వసంత పి లతమ్మ ఎంపాల సుగుణమ్మ కంచి పెంటమ్మ కంచి మంజుల మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుణ్ దేవుని వేడుకున్న గోలిగూడెం. గ్రామం ప్రజలు



సికే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 15.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోలిగూడెం గ్రామంలోని ఆడపడుచులు వర్షాధారణ కోసం ఓరుని దేవున్ని కోరుతూ వానలు పడాలని వర్షాలు కురిసి పంటలు పండాలని అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు ఆడపడుచులు బిందెలతో పాల్గొని నీళ్ల బిందెలతో ప్రదర్శన నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పిన్నింటి ఉమారాణి మన్యం రామా కొంచెం సుజాత కొంత%శీ% విజయ కంచి లావణ్య కొంతం లక్ష్మమ్మ పి వసంత పి లతమ్మ ఎంపాల సుగుణమ్మ కంచి పెంటమ్మ కంచి మంజుల మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామోజీరావు వ్యక్తి కాదు ఆయన ఒక వ్యవస్థ

సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూన్ 15:రామోజీరావు వ్యక్తి కాదు ఆయన ఒక వ్యవస్థ అని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు అన్నారు. హైదరాబాద్లోని రామోజీఫిలింసిటీలో శనివారం ఇటీవల మృతిచెందిన రామోజీరావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగురాష్ట్రాలలో ఈనాడు రామోజీరావు తెలియని వ్యక్తి లేదని చెప్పారు. ఆయన క్రమశిక్షణ, పట్టుదలతో అంచెలంచులు గా ఎదికి ఈనాడు గ్రూప్ సంస్థల పేరుతో గొప్ప సామ్రాజ్యం సాధించారని తెలిపారు. తెలుగు భాషకు ఔన్నత్యాన్ని పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పత్రికా రంగంలో, టీ.వీ మాధ్యమంలో ఎన్నో కొత్త కొత్త అంశాలను ప్రవేశపెట్టి తెలుగు మీడియా ను సరికొత్త పందాకు తీసుకెళ్లారని వివరించారు. ప్రసార మాధ్యమంలోనే కాదు, చలనచిత్ర రంగంలోను ఎన్నో అద్భుతమైన చిత్రాలు నిర్మించి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ప్రపంచం అబ్బురపడేలా అద్భుతమైన రామోజీ ఫిలింసిటీని నిర్మించి అందరిచే శభాష్ అనిపించుకున్నారని వివరించారు. ఒక మనిషిగా, మనవత్వవదిగా, ఎంతో మందికి ఉపాధి కల్పించిన ఆయన మృతి తెలుగు ప్రజానీకానికి, యావత్ మీడియాకు తీరనిలోటు అని తెలిపారు. రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి పాల్గొన్నారు.

# సాయిపల్లవి కూడా సై అనేసిందా!



సాయిపల్లవి అంటే డీసెంట్ రోల్స్ కి పెట్టింది పేరు. 'ఫిదా' నుంచి 'విరాట పర్వం'..'గార్గీ' వరకూ ఆమె ఎలాంటి పాత్రలు పోషించిందో తెలిసిందే. నటిగా ఆస్కారం ఉన్న పాత్రతో పాటు ఎలాంటి అసభ్యతకు ఛాన్స్ లేని పాత్రలే చేసింది. తెరపై రొమాంటిక్ గా నటిస్తేనే చూస్తారా? అందంగా నటిస్తే చూడరా? అన్న దానికి కొత్త మీనింగ్ ని పరిచయం చేసింది పల్లవి. కేవలం తన నటన..ప్రతిభతోనే ఇంతకాలం డీసెంట్ పాత్రల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని ..గుర్తింపును దక్కించుకుంది. దశాబ్ధం కెరీర్ లో సాయి పల్లవి రొమాంటిక్ పాత్రలు పోషించింది అన్నది ఎక్కడా కనిపించదు. కనీసం గాసిప్ కూడా ఛాన్స్ ఇవ్వకుండా పాత్రల విషయంలో అంత కేర్ ఫుల్ ఉగా ఉంది కాబట్టే అది సాధ్యమైంది. కోట్ల రూపాయాల పారితోషికంతో ఆమెని మధ్యపెడదాం అని చాలా మంది దర్శక-నిర్మాతలు ప్రయత్నం చేసారు గానీ అందుకు సాయి పల్లవి ఒప్పుకోలేదు. పాత్రల విషయంలో తనకంటూ కొన్ని పరి మితులు విధించుకునే ఇంత కాలం పనిచేసింది. మరి తాజాగా అమ్మడు ఆ పరిమితుల్లో కొన్నింటిని సడలించిందా? తాను సైతం రొమాన్స్ కి రెడీ అంటోందా? అంటే అవుననే వినిపిస్తుంది. ఓ సినిమా కోసం సాయి పల్లవి తన బౌండరీని దాటి బయటకు వస్తుందిట. ఇంతకీ ఏ సినిమా ఆమెని అంతగా డిమాండ్ చేసిందంటే? వివరాల్లోకి వెళ్లాల్సిందే. ప్రస్తుతం శివకార్తికేయన్ హీరోగా రాజ్ కుమార్ పెరియార్ స్వామి 'అమరన్' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇందులో హీరోకి భార్య పాత్రలో సాయి పల్లవి నటిస్తోంది. ఇందులో సాయి పల్లవి ఓ రొమాంటిక్ గీతంలో నటించాల్సి వస్తోందిట. కథతో పాటు ఆ పాట సాగుతుందిట. ఇందులో భార్య పాత్ర రొమాంటిక్ గా డిమాండ్ చేయడంతో సాయి పల్లవి దర్శకుడు అడగగానే నో చెప్పకుండా ఒకే చెప్పిందిట. రొమాంటిక్ సాంగ్ లో భాగంగా హీరోకి అతి దగ్గరగా నటించాల్సి ఉంటుందని దర్శకుడు కోరగా అంగీక రించిందిట. కేవలం క్లోజ్ గా ఉండే సన్నివేశాలు తప్ప అంతకు మించి ఇంటిమేట్ సన్నివేశాలు లాంటివి ఉండవని...అలాగే పెదవి ముద్దులకు అసలే ఛాన్స్ లేదని ముందే పల్లవి చెప్పేసిందిట. అన్ని రకాలుగా ఆమెకి అనుకూలంగా ఉంటేనే వాటిలో నటిస్తానని చెప్పిందిట. త్వరలో చెన్నైలో జరిగే చివరి షెడ్యూల్ లో ఆ రొమాంటిక్ సాంగ్ ని చిత్రీకరించనున్నారని తెలిసింది.

## కరిష్మా తన్నా మెస్మరైజింగ్ ఫోటో షూట్: రెట్రో మరియు గ్లామర్ కలయిక






## గ్రీన్ స్ట్రాప్‌లెస్ డ్రెస్‌లో రాషా తడాని స్టన్స్

# మృణాల్ మూడు.. ఇది గమనించారా?



టాలీవుడ్ లో ఇప్పటి వరకు బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ మూడే మూడు చిత్రాలు చేసింది. కానీ కావాల్సినంత క్రేజ్ సంపాదించుకుంది. ఓ రేంజ్ లో ఫ్యాన్ బేస్ దక్కించుకుంది. సీతగా సీతారామంలో, యష్ణగా హాయ్ నాన్నలో, ఇందుగా ఫ్యామిలీ స్టార్ సినిమాలో తన అందం, అభినయంతో అలరించింది.ఇటీవల విజయ్ దేవరకొండతో కలిసి మృణాల్ చేసిన ఫ్యామిలీ స్టార్ మూవీ మిక్స్ డ్ టాక్ అందుకుంది. ఈ మూవీతో మృణాల్ ఠాకూర్ హ్యాట్రిక్ హిట్ కొడుతుందని అంతా భావించారు. కానీ బ్యూటీ సక్సెస్ జోష్ కు ఈ సినిమా బ్రేక్ వేసింది. అయితే డైరెక్టర్ రాసిన స్క్రిప్ట్, పాత్రకు తన వంతు న్యాయం మాత్రం చేసింది. ఫస్టాఫ్ లో నవ్వుతూ, సెకండాఫ్ లో భావోద్వేగాలను బాగా పండించింది. కానీ దర్శకుడు పరశు రామ్ పెట్ల.. ఆమె రోల్ ను సినిమాకు తగ్గట్టు డెవలప్ చేయడంలో ఫెయిల్ అయ్యారనే చెప్పాలి. అయితే టాలీవుడ్ లో ఇప్పటి వరకు మృణాల్ ఠాకూర్.. చేసిన మూడు సినిమాలు కూడా ఒకే జోనర్ కు చెందినవి కావడం గమనార్హం. మూడు సినిమాల్లో కూడా ఒక మిడిల్ క్లాస్ కుర్రాడితో ప్రేమలో పడిపోయే ధనిక యువతిగా నటించింది. క్యారెక్టర్ పరంగా మూడు సినిమాల్లోని రోల్స్ సేమ్ కానప్పటికీ.. బేసిక్ కాన్సెప్ట్ ఒకటే అవ్వడం విశేషం. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. మంచి టాలెంట్ ఉన్న మృణాల్ ఠాకూర్.. మూడు చిత్రాలకు గాను సేమ్ జోనర్ కు చెందిన క్యారెక్టర్లను సెలెక్ట్ చేసుకోవడం కరెక్ట్ కాదని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ప్రెజంటేషన్ వేర్వేరుగా ఉన్నా.. మంచి ప్రతిభ గల నటి అలా చేయకూడదని సూచిస్తున్నారు. కొత్త సినిమాలను జాగ్రత్తగా చూసి ఎంపిక చేసుకోవాలని అంటున్నారు. సెలక్షన్ లో అవసరమైన మార్పులు చేసుకుని కొత్త ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సజ్జెస్ట్ చేస్తున్నారు. అయితే సినిమాల విషయంలో తొందరపడట్లేదు ఈ బ్యూటీ. పలువురు హీరోయిన్లలా చేతి నిండా ప్రాజెక్టులు పెట్టుకుని బిజీ బిజీగా గడపట్లేదు. తెలుగు సినిమాలు చేస్తూనే కోలీవుడ్ లో మెల్లగా అవకాశాలు దక్కించుకుంటోంది. తమిళ స్టార్ హీరోలు అజిత్, శివకార్తికేయన్, శింబుతో ఆడిపాడనుంది. మరి మృణాల్ ఠాకూర్ నెక్స్ట్ ఏ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తుందో, ఎలాంటి హిట్ కొడుతుందో వేచి చూడాలి.